https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY


సంపుటి 7 | సంచిక 329 | కర్నూలు | శనివారం, 13 ఏప్రిల్ 2024 | పేజీలు 9 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

- ఫస్టియర్‌లో 67 శాతం..సెకండ్‌లో 78 శాతం ఉత్తీర్ణత
- 84 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానం
- 81శాతంతో గుంటూరు, 79శాతంతో ఎన్టీఆర్ జిల్లా
- ఫెయిలయిన వారికి మేలోనే సప్లిమెంటరీ పరీక్షలు
- అభ్యర్థులు ఎవరూ ఆందోళన చెందవద్దన్న బోర్డు కార్యదర్శి



2

అమరావతి, ఏప్రిల్12(శ్రీచక్ర) :

ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాలువిడుదలయ్యాయి. తాడేపల్లిలోని ఇంటర్మీడియట్ విద్యా కార్యాలయంలో ఇంటర్ బోర్డ్ కార్యదర్శి ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ ఫస్టియర్‌లో 67 శాతం మంది ఉత్తీర్ణులవగా, రెండో సంవత్సరంలో 78 శాతం ఉత్తీర్ణత నమోదయింది. మొదటి సంవత్సరం ఫలితాల్లో 84 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలువగా, 81 శాతంతో గుంటూరు, 79 శాతంతో ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో ఉంది. ఇక సెకండియర్ ఫలితాల్లో 90 శాతంతో కృష్ణా జిల్లా ప్రథమ స్థానంలో ఉండగా, 87 శాతంతో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు ద్వితీయ స్థానం, 84 శాతంతో విశాఖ జిల్లాకు తృతీయస్థానంలో నిలిచింది.

# గత పదేళ్లుగా దేశాభివృద్ధికే అంకితమయ్యాం

న్యూఢిల్లీ, ఏప్రిల్12(శ్రీచక్ర) :

లోక్‌సభలో భాజపా వరుసగా రెండుసార్లు మెజార్టీని సాధించి ఏర్పాటు చేసిన తమ ప్రభుత్వం ఈ దేశాభివృద్ధి కోసమే ఉపయోగించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కానీ, అంతకుముందు కాంగ్రెస్ మాత్రం దశాబ్దాల పాటు తమకున్న మెజార్టీతో ఓ కుటుంబాన్ని బలోపేతం చేసిందని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో వరుసగా మూడోసారి ఎన్డీయే ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ప్రతిపక్షాలకు కూడా తెలుసని ఎద్దేవా చేశారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.



2

- అవినీతి నిర్మూలనకు ప్రాధాన్యం ఇచ్చాం
- దర్యాప్తు సంస్థల దుర్వినియోగం సత్యదూరం
- రాజకీయనేతల విచారణ కేసులు 3శాతం మాత్రమే
- ప్రదాని మోడీ స్పష్టీకరణ

# రాబోయే ఎన్నికల వ్యూహంపై చర్చ

- సీట్ల సర్దుబాట్లపైనా ఎన్‌డిఎ నేతల దృష్టి
- చంద్రబాబు నివాసంలో నేతల భేటీ



అమరావతి, ఏప్రిల్12(శ్రీచక్ర) :

రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఎన్‌డిఎ నేతలు భేటీ అయ్యారు. ఉండవల్లిలోటీడీపీ అధినేత చంద్రబాబు నిసవాంలో ఎన్డీయే నేతలు భేటీ అయ్యారు.బీజేపీ రాష్ట్ర ఇన్‌ఛార్జి సిద్దార్థ నాథ్ సింగ్, పార్టీకి చెందిన ఇతర నేతలు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ భేటీలో పాల్గొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించు కుంది. ఈ భేటీలో రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని సీట్లలో అభ్యర్థుల మార్పుపై చర్చించే అవకాశం ఉంది. ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో బీజేపీకి బదులుగా టీడీపీ పోటీ చేసే అంశంపై చర్చించ నున్నారు. దీనికి బదులుగా చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం నుంచి బీజేపీకి ఛాన్స్ ఇవ్వాలని యోచిస్తున్నారు. మరికొన్ని నియోజకవర్గాలపై కూడా చర్చలు జరపనున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మూడు పార్టీల మధ్య సమన్వయం అంశం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. అమలాపురంలో ఉన్న చంద్రబాబు.. ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకున్నారు. మరోవైపు జనసేన అధినేతన పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర ఇన్‌ఛార్జి సిద్దార్థ సింగ్, అధ్యక్షురాలు పురంధేశ్వరి సహా రాష్ట్ర బీజేపీ ముఖ్యనేతలు చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు. తమిళనాడులోని కోయంబత్తూరు ఎన్నికల పర్యటన ముగించుకుని నారా లోకేష్ ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకోనున్నారు. ఈ భేటీలో సీట్ల సర్దుబాటు, మూడు పార్టీల ఉమ్మడి ప్రచారంపై ప్రధానంగా చర్చించనున్నారు. ప్రధానంగా అనపర్తి, తంబళ్లపల్లి, కడప, జమ్మలమడుగు సీట్ల సర్దుబాటుపై చర్చించనున్నట్లు సమాచారం.

# రాజధానిపై వైకాపా మూడు ముక్కలాట

- ఓటేసిన వారిని కాటేసే రకం జగన్
- వైకాపాలో నష్టపోయింది ఎక్కవగా ఎస్సీలే
- కొల్లూరు ప్రచార సభలో చంద్రబాబు విమర్శలు



8



## జగన్‌కు ఓటు వేయడమంటే మంచిని కొనసాగించడమే

8

# నాడు కన్నబిడ్డలను హతమార్చి..

- నేడు ఉరేసుకుని దంపతుల ఆత్మహత్య

మహబూబాబాద్, ఏప్రిల్12(శ్రీచక్ర) :

గత నెలలో తమ కుమార్తెలను హతమార్చిన తల్లిదండ్రులు ఉరి వేసుకుని ఆత్మహత్యకుపాల్పడ్డారు. ఈ ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని అంకన్నగూడేనికి చెందిన పి.అనిల్(26), దేవి (22).. గ్రామానికి సమీపంలోని అడవిలో ఉరి వేసుకున్నారు. స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. గత నెల 10న తమ కుమార్తెలు లోహిత (2), జస్విత(1)కు పాలలో విషం కలిపి హత్య చేశారని వారిపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో అప్పటి నుంచి పరారీలో ఉన్నారు. పోలీసులు వీరిద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం అంకన్న గూడెం సమీపంలోని అడవిలో వీరిద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి.

# త్వరలోనే జమ్మూకశ్మీర్ రాష్ట్రహోదా పునరుద్ధరణ

- 60 ఏళ్లుగా కాశ్మీర్‌ను పీడిస్తున్న సమస్యను దూరం చేసాం
- బుజ్జగింపు రాజకీయాల్లో కాంగ్రెస్ కూటమి
- కాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

2

# వైసీపీలో నివురుగప్పిన అసమ్మతి

- మార్పులకు అవకాశం లేదంటున్న సజ్జల



అమరావతి, ఏప్రిల్12(శ్రీచక్ర) :

టిక్కెట్ కేటయింపు తరవాత వైసిపిలో నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి మెల్లగా బయటపడుతోంది. పార్టీలో ఉండేవారు ఉంటున్నారు. లేనివారు ఇతర పార్టీ ల్లో చేరుతున్నారు. అనేకులకు టిక్కట్లు దక్కకపోగా, కొందరిని వేరే నియోజకవర్గాలకు మార్చడంతో పార్టీలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇంతకాలం జగన్ నాయకత్వానికి ఎదురులేదని అంతా భావించారు. అయితే ఇదంతా పదవులు ఉన్నంత వరకే అన్నది స్పష్టం అయ్యింది. ఆయా జిల్లాల్లో అసమ్మతి సెగలు వైసిపిని కుదిపేసాయి.అలాంటిదేమీ లేదని నాయకులు ప్రకటించుకున్నా..బాలినేని ఎంతగా ▶ (మిగతా 2వ పేజీలో..)

# గత పదేళ్లుగా దేశాభివృద్ధికే అంకితమయ్యాం

- అవినీతి నిర్మూలనకు ప్రాధాన్యం ఇచ్చాం
- దర్యాప్తు సంస్థల దుర్వినియోగం సత్యదూరం
- రాజకీయనేతల విచారణ కేసులు 3శాతం మాత్రమే
- ప్రదాని మోడీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్12(శ్రీచక్ర) :**

లోక్‌సభలో భాజపా వరుసగా రెండుసార్లు మెజార్టీని సాధించి ఏర్పాటు చేసిన తమ ప్రభుత్వం ఈ దేశాభివృద్ధి కోసమే ఉపయోగించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కానీ, అంతకుముందు కాంగ్రెస్ మాత్రం దశాబ్దాల పాటు తమకున్న మెజార్టీతో ఓ కుటుంబాన్ని బలోపేతం చేసిందని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో వరుసగా మూడోసారి ఎన్డీయే ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ప్రతిపక్షాలకు కూడా తెలుసని ఎద్దేవా చేశారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందన్న విపక్షాల ఆరోపణలకు గట్టిగా బదులిచ్చారు. అవినీతిపరులపై కఠిన చర్యలు చేపట్టేందుకు మా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోంది. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ మా చర్యలు కొనసాగుతున్నాయి. కేవలం రాజకీయ నాయకులనే దర్యాప్తు సంస్థలు లక్ష్యంగా చేసుకుంటున్నాయని కొందరు కావాలనే తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారు. ఈడీదర్యాప్తు చేస్తున్న అవినీతి కేసుల్లో కేవలం 3శాతం వాటికే రాజకీయాలతో సంబంధముంది. మిగతా 97శాతం అవినీతి అధికారులు, నేరగాళ్లకు సంబంధించినవే అని మోదీ వెల్లడించారు. 2014లో తాము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అవినీతి నిర్మూలనకే అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు ప్రధాని తెలిపారు. గ్రూప్ సి, గ్రూప్ డి ఉద్యోగాల్లో ఇంటర్వ్యూలను రద్దు చేయడం, లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనాలు అందేలా నేషనల్ సింగిల్ విండో సిస్టమ్‌ను తీసుకురావడం దానిలో భాగమేనని గుర్తుచేశారు. ఈ చర్యలతో గత పదేళ్లలో దాదాపు 10 కోట్ల మంది నకిలీ లబ్ధిదారుల పేర్లను తొలగించినట్లు పేర్కొన్నారు. దీంతో రూ.22.75లక్షల కోట్లను తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడినట్లు తెలిపారు. 2014 ముందు ఈడీ అటాచ్ చేసుకున్న ఆస్తులు విలువ రూ.25వేల కోట్లుగా ఉండగా.. గత పదేళ్లలో ఆ మొత్తం రూ.లక్ష కోట్లకు పెరిగిందని మోదీ వెల్లడించారు. ‘పోలింగ్ ప్రారంభం కాకముందు నుంచే చాలా మంది ఈవీఎంలపై నిందలు వేశారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని విపక్షాలకూ తెలుసు. అందుకే చాలా మంది ప్రతిపక్ష నేతలు ప్రచారానికి దూరంగా ఉంటున్నారని మోదీ విమర్శలు గుప్పించారు.

## త్వరలోనే జమ్మూకశ్మీర్ రాష్ట్రహోదా పునరుద్ధరణ

- 60 ఏళ్లుగా కాశ్మీర్‌ను పీడిస్తున్న సమస్యను దూరం చేసాం
- బుజ్జగింపు రాజకీయాల్లో కాంగ్రెస్ కూటమి
- కాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**శ్రీనగర్, ఏప్రిల్12(శ్రీచక్ర) :**

త్వరలో జమ్మూకశ్మీర్‌లో రాష్ట్రహోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని మోదీ అన్నారు. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఆ రోజు ఎంతో దూరంలోలేదని, ప్రజలు తమ ఆకాంక్షలు వారి ఎమ్మెల్యేలు, మంత్రులతో పంచుకోవచ్చని వెల్లడించారు. నన్ను నమ్మండి. గత 60 ఏళ్లుగా జమ్మూకశ్మీర్‌ను పట్టి పీడిస్తున్న సమస్యను దూరం చేస్తాను అని వెల్లడించారు. ఉగ్రవాద భయం, రాళ్లదాడులు, సీమాంతర కాల్పులు వంటివి లేకుండా రానున్న లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయని హామీ ఇచ్చారు. శుక్రవారం జమ్మూకశ్మీర్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. ఉదంపుర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఈ విధంగా స్పందించారు. దశాబ్దాల తర్వాత కశ్మీర్‌లో ఎన్నికలకు ముందు తీవ్రవాదం, బంద్‌లు, రాళ్ల దాడులు, సరిహద్దు ఘర్షణలు వంటి సమస్యలు తలెత్తకపోవడం ఇదే తొలిసారి. రాష్ట్రంలో గడిచిన పదేళ్లలో చాలా అభివృద్ధి పనులు చేశాం. విపక్షాలకు ఈ ప్రాంతాభివృద్ధిపై పట్టింపులేదు. ఆర్టికల్ 370 రద్దుతో రాష్ట్రంలో నాణ్యమైన విద్య అందించే అవకాశం లభించింది. ఐఐఎం, ఐఐటీ వంటి విద్యా సంస్థల ఏర్పాటుకు పునాది పడింది. అవినీతి నిర్మూలన జరిగింది’ అని మోదీ పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు అనేది బీజేపీ తీసుకున్న అతిపెద్ద సాహసోపేత మైన నిర్ణయం. ఇది అందరికీ సమాన రాజ్యాంగ హక్కులను కల్పిస్తుందని అన్నారు. ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ చేప వీడియోపై విమర్శలు వ్యక్తమైన వేళ ప్రధాని మోడీ కూడా తీవ్రంగా స్పందించారు. వసంత నవరాత్రి సమయంలో ఇదేంటని పలువురు భాజపా నేతలు ప్రశ్నించారు. తేజస్వీ యాదవ్ ‘సీజనల్ సనాతన వాదని’, ఆయన బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ విమర్శించారు. ఈ వీడియోపై ప్రధాని మోదీ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఏం తిన్నా మాకు సమస్య లేదు. కానీ విశ్వాసాలను రెచ్చగొట్టే వారిని నేను వ్యతిరేకిస్తాను. వారు నవరాత్రుల సమయంలో మాంసాహారం తింటారు. ఆ వీడియోలను చూపిస్తూ ప్రజలను ఆటపట్టిస్తారు అని విమర్శించారు. అలాగే అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి కాంగ్రెస్ గైర్హాజరుకావడాన్ని ఈ సందర్భంగా మోదీ ప్రస్తావించారు. రామ మందిరం అనేది భాజపాకు ఎన్నికల అంశం అని కాంగ్రెస్ చెప్తోంది. కానీ అది ఎప్పటికీ ఎన్నికల అంశం కాదని స్పష్టం చేయాలను కుంటున్నా. భాజపా అనేది లేకముందే ఈ మందిరం కోసం పోరాటం జరిగింది. విదేశీ దురాక్రమణదారులు మన ఆలయాలను ధ్వంసం చేసినప్పుడు.. మతపరమైన ప్రాంతాలను రక్షించుకునేందుకు భారత ప్రజలు పోరాడారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు పెద్దపెద్ద బంగ్లాల్లో ఉంటారు. కానీ రామ్‌లల్లా టెంట్ మార్చే విషయానికి కొచ్చేసరికి వెనుదిరిగారఅని దుయ్యబట్టారు. బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ కేరాఫ్‌గా నిలిచిందని ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. నవరాత్రుల సందర్భంగా ఇండియా కూటమి నేతలు మాంసాహారం తీసుకుంటారు. ఇండియా కూటమి భారత సంస్కృతి విస్మరించిన బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోంది. కూటమి నేతలకు ప్రజల మనోభావాలతో పని లేదు. విలువలు పట్టించుకోరు. విభజన రాజకీయాలకు పాల్పడతారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి ప్రతిపక్షాలు దూరంగా ఎందుకున్నాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు ప్రాణ ప్రతిష్ఠను ఎన్నికల కార్యక్రమంగా అభివర్ణించారు. అయితే రామమందిర పోరాట ఉద్యమం 500 ఏళ్లకుపైనే నడిచిందని ఆ పార్టీకి తెలియదా. తమ బుజ్జగింపు రాజకీయాలను కొనసాగించే క్రమంలో ఇండియా కూటమి నేతలు పెద్ద బంగ్లాలలో నివసించారు. కానీ రామ్‌లల్లాను దేరాకి పరిమితం చేశారు. బీజేపీ రాముడికి ప్రపంచమే అబ్బురపడే గుడిని నిర్మించింది.

## వైసిపిలో నివురుగప్పిన అసమ్మతి

▶ (మొదటి పేజీ తరువాయి)

బుజ్జగించాల్సి వచ్చిందో చూస్తే తెలుస్తుంది. తమ నేతలకు టిక్కెట్లు దక్కనందుకు వారి అనుచరులు పలు జిల్లాల్లో ఆందోళనలు కొనసాగాయి. టిక్కెట్ రాకున్నా కొందరు అసంతృప్తి ఎమ్మెల్యేలు మెత్తబడ్డారు. తాము పార్టీకి విధేయుల మేనని ప్రకటించారు. తమ నాయకుడికి సముచిత స్థానం కల్పించకపోతే పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని కొందరు ప్రకటించారు. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు పార్టీకి తీవ్ర ఇబ్బందులు కలిగించాయని నేతలు చెప్పారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం తాను జగన్ వెంటే ఉంటానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని కొందరు నేతలు తెలిపారు. అయితే నోటిఫికేసన్ వెలువడే నాటికి అబ్యర్థుల మార్పు ఉంటుందని కొందరు చెబుతున్నారు. అయితే వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మాత్రం అబ్యర్థుల మార్పు ఉండదని అంటున్నారు. నాలుగు అయిదు నెలల పాటు అభ్యర్థుల ఎంపికపై వైసీపీ కసరత్తు చేసింది. ఇప్పుడు అభ్యర్థుల మార్పు ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. అభ్యర్థుల మార్పు గందరగోళం అంతా టీడీపీ కూటమిలోనే ఉందన్న ఆయన.. వాళ్లను కవర్ చేసుకోవడానికి సోషల్ మీడియాలో వైసీపీపై టీడీపీ కూటమి తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు.. నలుగురు వ్యక్తులు వచ్చి చేరారని వైసీపీలో అభ్యర్థుల మార్పు ఉండదని స్పష్టం చేశారు. అయితే ఇలా మార్పు ఉంటుందని తెలిస్తే ఆశావహులు తమ రాజకీయాలు ప్రారంభిస్తారన్న ఉద్దేశంతో సజ్జల అలా అన్నారని.. పూర్తి స్థాయిలో చేతులెత్తేసిన అభ్యర్థుల్ని మార్చకపోతే.. చేజేతులా వదిలేసినట్లవుతుందన్న అభిప్రాయం ఉంది. ఎన్నికల్లో రాజకీయ పార్టీల అభ్యర్థులకు.. బీఫామ్స్ ఇచ్చే వరకూ గ్యారంటీ ఉండదు. వారి కన్నా మెరుగైన అభ్యర్థి.. ఖచ్చితంగా గెలుస్తారనుకున్న అభ్యర్థి దొరికితే .. బీఫామ్ వారికే ఇవ్వడానికి రాజకీయ పార్టీలు వెనుకాడవు. ఎందుకంటే గెలుపు గుర్రాలే వారికి ముఖ్యం. అందుకే ఎన్డీఏ కూటమితో పాటు వైసీపీలోనూ కొన్ని స్థానాల్లో అయినా అభ్యర్థుల మార్పు ఖాయమని అనుకోవచ్చు. వారు ఎంత మంది అనేది మరో వారంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

- ఫస్టియర్‌లో 67 శాతం..సెకండ్‌లో 78 శాతం ఉత్తీర్ణత
- 84 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానం
- 81శాతంతో గుంటూరు, 79శాతంతో ఎన్టీఆర్ జిల్లా
- ఫెయిలయిన వారికి మేలోనే సప్లిమెంటరీ పరీక్షలు
- అభ్యర్థులు ఎవరూ ఆందోళన చెందవద్దన్న బోర్డు కార్యదర్శి

**అమరావతి, ఏప్రిల్12(శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాలువిడుదలయ్యాయి. తాడేపల్లిలోని ఇంటర్మీడియట్ విద్యా కార్యాలయంలో ఇంటర్ బోర్డ్ కార్యదర్శి ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ ఫస్టియర్‌లో 67 శాతం మంది ఉత్తీర్ణులవగా, రెండో సంవత్సరంలో 78 శాతం ఉత్తీర్ణత నమోదయింది. మొదటి సంవత్సరం ఫలితాల్లో 84 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలువగా, 81 శాతంతో గుంటూరు, 79 శాతంతో ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో ఉంది. ఇక సెకండియర్ ఫలితాల్లో 90 శాతంతో కృష్ణా జిల్లా ప్రథమస్థానంలో ఉండగా, 87 శాతంతో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు ద్వితీయస్థానం, 84 శాతంతో విశాఖ జిల్లాకు తృతీయస్థానంలో నిలిచింది. ఇంటర్ పరీక్షలు మార్చి 1 నుంచి 20 వరకు జరిగిన విషయం తెలిసిందే. ప్రథమ సంవత్సరానికి సంబంధించి 5,17,617, ద్వితీయ సంవత్సరం 5,35,056 మంది పరీక్ష ఫీజు చెల్లించగా.. వీరిలో 9,99,698 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలు ముగిసిన 22 రోజుల వ్యవధిలోనే ఫలితాలను విడుదల చేశారు. ఫస్టియర్ ఫలితాల్లో 67 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. సెకండియర్ ఫలితాల్లో 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరభ్ గౌర్ తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మేలోనే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మే 24 నుంచి జూన్ 1 వరకూ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు రెగ్యులర్ లో పాస్ అయ్యారా.?, సప్లిమెంటరీలో పాస్ అయ్యారా.? వంటివి మార్కుల జాబితాలో ఏమీ వివరాలు ఉండవని.. విద్యార్థులు కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు క్షణికావేశానికి లోను కావద్దని అన్నారు. ఇంటర్ పేపర్ల మూల్యాంకనం పకడ్బందీగా నిర్వహించినట్లు అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులకు మార్కులపై ఏమైనా అనుమానాలు ఉంటే రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించాలని సూచించారు. అనంతరం ఆ పక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. అలాగే, సప్లిమెంటరీ, ఇంప్రూవ్ మెంట్ కోసం విద్యార్థులు ఈ నెల 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించాలని వివరించారు. ఫీజు వివరాలు, పరీక్షల టైం టేబుల్ వివరాలు అన్నీ అధికారిక వెబ్ సైట్స్ లో అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సంబంధించిన ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. రెగ్యులర్ విద్యార్థులతోపాటు ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు సంబంధించిన ఫలితాలను కూడా వెల్లడించారు. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు తమ రోల్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదుచేసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫలితాలను తెలుసు కోవచ్చు. పరీక్షలు పూర్తయిన 22 రోజుల్లోనే రికార్డుస్థాయిలో ఇంటర్ బోర్డు ఫలితాలు ప్రకటించడం విశేషం. ఫలితాల్లో ఎప్పటిలాగా కృష్ణా జిల్లా 84 శాతంతో ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. గుంటూరు జిల్లా 81 శాతం ఉత్తీర్ణతతో రెండో స్థానంలో, 79 శాతం ఉత్తీర్ణతతో ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో నిలిచాయి. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1,559 సెంటర్లలో మార్చి 1 నుంచి 20 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మార్చి 1 నుంచి 19 వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు, మార్చి 2 నుంచి 20 వరకు రెండో సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు.

## పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఏవీ

**హైదరాబాద్. ఏప్రిల్12(శ్రీచక్ర) :**

పండించిన పంటకు గిట్టుబాట ధర రాకపోవడంతో దురదృష్టకరమని జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సీఎం ఆదేశించినా క్వింటాల్‌కు రూ.30 మాత్రమే పెంచారని విమర్శించారు. ఒకటింటికి ప్రకటించాల్సిన ధరను ఐదింటికి ప్రకటించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులకు అన్యాయం జరిగిందని అధికారులు ఒప్పుకున్నారని చెప్పారు. వడ్లలో తేమ శాతంతో సంబంధం లేకుండా తక్కువ ధర ఇచ్చారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలు గంద్ర వెంకట రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. జనగామలో 193 కొనుగోలు కేంద్రాలు పెట్టారని, అందులో ఒక్కటి కూడా సరిగా పనిచేయడం లేదన్నారు. ప్రభుత్వం కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ధాన్యం క్వింటాకు రూ.2500లకు కొంటామని రేవంత్ రెడ్డి చెప్పారని, రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. కనీస మద్దతు ధరకంటే రూ.700 తక్కువకు వడ్లు కొంటున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలను మంత్రులు కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రైతుబంధు ఇస్తామని మంత్రులు అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులకు నమ్మకం పోయిందని చెప్పారు. రైతుబంధు, రుణమాఫీ ఇవ్వలేదు కాబట్టే రైతులు ప్రభుత్వాన్ని విశ్వసించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కనీస మద్దతు ధరకు ధాన్యం మొత్తం కొనాలని డిమాండ్ చేశారు.

## మేకపాటి కోటకు బీటలు కొట్టాలి..!

- మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎందులోనూ ఎక్కువ కాదు..!
- విభేదాలు పక్కన పెడదాం ఐకమత్యంతో ముందుకు సాగుదాం..!
- సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి..!




**ఉదయగిరి/వింజమూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

ఉదయగిరి కోట మాది అనే మేకపాటి రాజగోపాల్ రెడ్డి కోటకు బీటలు కొడదామని మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు వంటేరు నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం వింజమూరు మండల కేంద్రంలోని బొమ్మల చెరువు సమీపంలో ఉన్న తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు వింజమూరు క్లస్టర్ యూనిట్ బూత్ స్థాయి నాయకులతో సమీక్ష సమావేశం శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వంటేరు వేణుగోపాల్ రెడ్డి నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, విభేదాలు వీడి ఈరోజు నుండి ఐకమత్యంతో ముందుకు నడిచి తెలుగుదేశాన్ని గెలిపించుకుందాం అన్నారు. తెలుగుదేశం గెలుపు నేటి కాలానికి మనకు అవసరమన్నారు. బూత్ స్థాయిలో కష్టపడి పని చేయాల్సి ఉంటుందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో జలదంకి , కలిగిరి , వింజమూరు మండలాలలో గత ఎన్నికల్లో వైసీపీకి అత్యధిక ఓట్లు వచ్చాయని మే13న జరగనున్న ఎన్నికల్లో ఈ మూడు మండలాల్లో టిడిపి 2000 ఆదిక్యం సాధించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రాంతాలలో కలియతిరిగి వారికి మేమున్నాము అని భరోసా కల్పించి, ఓట్లు సాధించాలన్నారు. అదేవిధంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి సంవత్సరం కాలంగా ఇన్చార్జి పదవులు తీసుకుని ఏమి చేశారా చెప్పాలన్నారు. కాకలు తీరిన నాయకులు ఉన్నప్పటికీ మేకపాటి రాజగోపాల్ రెడ్డికి టికెట్ ఇవ్వడంలో ఆంతర్యం ఏందన్నారు. ఏ రాజకీయ అనుభవం ఉందని ఆయనకు టికెట్ ఇచ్చారా చెప్పాలన్నారు. నీతులు మాట్లాడే జగన్మోహన్ రెడ్డికి, ఇక్కడ జరిగే పరిణామాలు తెలియవా అని ప్రశ్నించారు. ఒకరి తరువాత ఒకరు రాజుల పాలన సాగిస్తున్నారని, మరొకరికి అవకాశం లేకుండా చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో మేకపాటి కుటుంబానికి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేయాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు శ్రమించి ప్రజా సేవకులైన కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ముందుగా తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు చేజర్ల వెంకటేశ్వర రెడ్డి పంచాయతీలు వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. వారికి అవసరమైన సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దంతులూరు వెంకటేశ్వరరావు, కాకర్ల వెంకట్ మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు గురజాల వెంకటరమణయ్య జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ గణపం సుదర్శన్ రెడ్డి పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి వనిపెంట సుబ్బారెడ్డి గాలి నరసప్ప నాయుడు గాలి రామ్మోహన్ నాయుడు కే శ్రీనివాసులు నాయుడు పాములపాటి మాల్యాద్రి మంచాల శ్రీనివాస నాయుడు నీలం పెరుమాళ్ళ ఆరి కొండ శ్రీనివాసులు ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగ పట్ల కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు యాకసిరి భవాని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు బిజెపి ఉపాధ్యక్షులు పులిచెర్ల నారాయణరెడ్డి మండల కన్వీనర్ దేగ మధు యాదవ్ భయ్యపు రెడ్డి కేశవులు రెడ్డి దాట్ల కృష్ణారెడ్డి నూతలపాటి జయలక్ష్మి జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ ఉపాధ్యక్షులు షేక్ సుభాని కమతం శ్రీనివాసులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కాటసాని రాంభూపాల్ రెడ్డి గారి ఫ్యాన్ గుర్తుకే మన ఓటు వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించ ప్రార్థన...?





**కల్లూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

ఈరోజు పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు అర్బన్ :36 వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మన ప్రియతమ నాయకులు, పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి .ఇంటింటికీ వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి,వేయించి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి ని చేసుకుందాం అని చెబుతూ ప్రచారం లో ముందుకు సాగుతున్నారు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో 36 వ వార్డు కార్పొరేటర్ మరియు అర్బన్ లోని పలువురు కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**పెద్దకడబూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

ఇంటర్ ఫలితాలు శుక్రవారం వెలువడిన నేపథ్యంలో పెద్దకడబూరు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. పెద్దకడబూరులోని ఏపీ మోడల్ స్కూల్ లో ద్వితీయ సంవత్సరం నుండి 67 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 50 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ సెకండ్ ఇయర్ లో 74.5 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ఇందులో ఎంపీసీలో ఏకే మల్లికార్జున 951 /1000, బైపీసీలో యు గాయత్రి 926/1000, సీఈసీలో కే సువర్ణ 864/1000, ఎంఈసీలో ఎస్ భూమిక 849/1000 టాపర్లుగా నిలిచారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 71 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 64 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 90.15 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ఇందులో ఎంపీసీలో విశాలాక్షి 447/470, బైపీసీలో ఉమా మహేశ్వరి 423/440, సీఈసీలో భవానీ 437/500, ఎంఈసీలో నరేంద్ర 417/500 టాపర్లుగా నిలిచారు. ఇంటర్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ రంగన్న, అధ్యాపక సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# టీడీపీ నేతల మాయ మాటలు నమ్మి మరోమారు మోసపోవద్దు







- **ఎన్నికల ప్రచారంలో వైసీపీ నేతలు**

**పెద్దకడబూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

టీడీపీ నాయకులు మాయ మాటలు నమ్మి మరోమారు మోసపోవద్దని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రఘురామ్, వైసీపీ నాయకులు గజేంద్రరెడ్డి, పూజారి ఈరన్న, జాము మూకయ్య సూచించారు. శుక్రవారం పెద్దకడబూరు మండలంలోని బసలదొడ్డి, హులికన్వి గ్రామాలలో గ్రామ సర్పంచ్ అంజినమ్మ, శివరాం, చిన్న మహదేవ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. టీడీపీ నాయకులు ఆరు గ్యారెంటీల పేరుతో మరోసారి మోసం చేయడానికి మీ ముందుకు వస్తారని, వారి మాయ మాటలు నమ్మొద్దని హితవు పలికారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పిలిస్తే పలికే బాలనాగిరెడ్డిని నాల్గోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపునిచ్చారు. టీడీపీకి ఓటు వేస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు వస్తాయని, దీంతో పేదల సంక్షేమ పథకాలు మాయం అవుతాయని ప్రజలకు వివరించారు. వైసీపీ ఎన్నికల ప్రచారానికి గ్రామస్థులు నుంచి విశేష స్పందన రాకపోవడంతోపాటు జగన్ మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడానికి వైసీపీకి ఓటు వేస్తామని మహిళలు హామీ ఇచ్చారు.

**టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి అసత్య ఆరోపణలు మానుకోవాలి..**

మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి వైసీపీ ప్రభుత్వంపై, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి హితవు పలికారు. బసలదొడ్డిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గురించి టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికి ఏమి తెలుసు అని ప్రశ్నించారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన మాత్రాన ప్రత్యర్థి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇసుక మాఫియా, భూ కబ్జాలలో ఆధారాలు ఉంటే నిరూపించాలని కోరారు. రాంపురం రెడ్డి సోదరులు ప్రజా సేవకు అంకితం అయ్యారు కాబట్టే ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని మంత్రాలయం నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాఘవేంద్రరెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ యల్లప్ప, నరవ రాజశేఖర్ రెడ్డి, విజేయేంద్రరెడ్డి, నవీన్ రెడ్డి, అర్లప్ప, లంకారెడ్డి, మల్లేష్, పెద్ద మహదేవ, అయ్యప్ప, మహదేవ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో భాగంగా గడివేముల మండలం, పెసరవాయి గ్రామంలో పర్యటించిన పాణ్యం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి





**గడివేముల, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెసరవాయి ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అరాచక పాలన అంతం చేయాలని.. రామరాజ్యం లాంటి బాబు రాజ్యం తేవాలని ప్రజలందరికీ పిలుపునిచ్చారు. తమ ఈ పోరాటంలో ప్రజలు అండగా నిలబడాలని కోరుకున్న చరిత గారు ,అందరూ తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి తమను గెలిపించాలని.. టీడీపీ కి మద్దతుగా నిలబడాలని కోరారు.

## జర్నలిస్టు కూతురు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటారు

**పెద్దకడబూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామానికి చెందిన జర్నలిస్టు కృష్ణమూర్తి కూతురు ఎండీ సునీత శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో బైపీసీ నందు 973/1000 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఎండీ సునీత ఎమ్మిగనూరు పట్టణంలోని దీక్షా జూనియర్ కళాశాలలో బైపీసీ నందు 973 మార్కులతో టాపర్ గా నిలిచింది. సునీతకు ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఈరన్న, పుల్లయ్య, సోమన్న, భీమన్న, నారాయణ, గురుస్వామి, రామన్న, ఏలియస్, రాజు, మల్లికార్జున, లింగమూర్తి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను పరిశీలన


- **ప్రశాంత ఎన్నికలే లక్ష్యం**
- **ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి**
- **జిల్లా ఎస్పీ కృష్ణకాంత్**



**కర్నూలు, ఏప్రిల్ 12(శ్రీచక్ర) :**

ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కర్నూల్ జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. ఇందులో భాగంగా ఓర్వకల్లు మండలంలోని అతి సమస్యాత్మక పోలీంగ్ కేంద్రమైన పాలకొలను గ్రామాన్ని, సమస్యాత్మక పోలీంగ్ కేంద్రమైన నన్నూరు గ్రామాలను సందర్శించి జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పోలీంగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి, కర్నూలు రూరల్ సిఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఓర్వకల్లు ఎస్సై రాజా రెడ్డి, ఎలక్టోరల్ ఆఫీసర్ మురళీ, రెవిన్యూ అధికారులు, పాల్గొన్నారు.

# డాక్టర్ ఉగ్ర ఆదేశాలతో జయ సింహారెడ్డి సమక్షంలో 100 కుటుంబాలు టిడిపిలో చేరిక





**పామూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో శుక్రవారం విజయవాడలో వివిధ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న కనిగిరి ప్రాంత వాసుల సమావేశం కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని నివాసంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కుమారులు జయసింహారెడ్డి, బైరెడ్డి జయరామిరెడ్డి, మోరు బోయిన గంగరాజు యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దారపనేని చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య ఆధ్వర్యంలో 100 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరినారు. పార్టీలో చేరిన వారందరికీ జయసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీలు చేనికల పెద్ద మాలకొండయ్య, చెనికల వెంగమ్మ, కొండయ్య,చిన్న మాల కొండయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, చెనికల బ్రదర్స్, నూతంగి నారాయణ, నరసింహారావు, లక్ష్మీనారాయణ, సూరి, మానం మల్లికార్జునరావు బ్రదర్స్, మాజీ సర్పంచ్ దారాపనేని జనార్దన్ రావు, జగదీష్, హేమంత్, డబ్బు గొట్టు బ్రదర్స్, బొడ్డు సుధాకర్ రావు బ్రదర్స్, ఇండ్ల చెరువు వెంకటయ్య బ్రదర్స్, అద్దంకి తిరుపాలు బ్రదర్స్ , మానం వెంగళరావు (రెడ్డి) యల్లావుల చిన్న కొండయ్య బ్రదర్స్, మిరియం సుబ్బరాయుడు బ్రదర్స్, పొన్నెబోయిన కుటుంబ సభ్యులు, తదితరులు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

## సేవ చేసేందుకు వస్తున్న నాకు ప్రజలందరూ ఓటు వేయండి

- కర్నూలు అభివృద్ధి కోసం తనకు మద్దతివ్వాలని కోరిన టి.జి భరత్
- టి.జి భరత్‌కు మద్దతిస్తూ తెలుగుదేశం పార్టీలో చేరిన దేవాలయాల భజన బృందాల సభ్యులు



**కర్నూలు, ఏప్రిల్ 12(శ్రీచక్ర):**

కర్నూలు నగరంలో ఉన్న ఆలయాల భజన బృందాల సభ్యులందరూ రానున్న ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ కోరారు. శుక్రవారం నగరంలోని మౌర్య ఇన్‌లోని టి.జి భరత్ కార్యాలయానికి వచ్చిన కర్నూలు సిటీలోని దేవాలయాల భజన బృందాల సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. టి.జి భరత్ మాట్లాడుతూ ప్రజాసేవ చేసేందుకు తాము రాజకీయాల్లో ఉన్నట్లు చెప్పారు. తన తండ్రి టి.జి వెంకటేష్ కర్నూలు ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. కర్నూలు అభివృద్ధిలో టి.జి వెంకటేష్ పాత్ర ఎంతో కీలకమన్నారు. ఆయన మాదిరిగానే ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు మద్దతివ్వాలని టి.జి భరత్ వారిని కోరారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రంలోని అన్ని రంగాలు ఎంతో నష్టపోయాయన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే మళ్లీ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళుతుందన్నారు. కర్నూల్లో ప్రస్తుతం ప్రజలెదుర్కొంటున్న త్రాగునీటి సమస్యకు ఈ పాలకుల నిర్లక్ష్యమే కారణమన్నారు. తాను గెలిచిన తర్వాత త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. పరిశ్రమలు తీసుకొచ్చి కర్నూలు యువతీ,యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేసేందుకు వస్తున్న తనకు ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేయాలన్నారు. అనంతరం భజన బృందాల సభ్యులంతా టి.జి భరత్‌కు మద్దతిస్తామని చెప్పారు. టి.జి భరత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పరమేష్, ఆలయాల భజన బృందం సభ్యులు బసవరాజు, నాగార్జున, రామలింగయ్య, అడ్వకేట్ నాగార్జున, వెంకటేశ్వర్లు, గిడ్డయ్య, భాస్కర్, పెంచలయ్య, కస్తూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో గుర్తు తెలియని మృతదేహం

**మంత్రాలయం, ఏప్రిల్ 12,(శ్రీచక్ర) :**



మంత్రాలయం తుంగభద్ర నదిలోని పుష్కర ఘాట్ వెనుక భాగంలో శుక్రవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి వడదెబ్బ తగిలి , గుండె పోటు ,లేక మరే ఇతర కారణాలతో మరణించారని , కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు తెలిపారు. మృతుని దగ్గర ఎటువంటి గుర్తింపు కార్డులు లేవన్నారు. మృతుడు తెల్ల దుస్తులు ధరించారు.

## ఎన్డీఏ కూటమి చేస్తున్నవి అసత్య ఆరోపణలు

- రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం మరొకసారి రావడం ఖాయం
- గంగసాని లక్ష్మి, యాదాల వెంకట సాయి కిరణ్, గాయకవాడ సుభాషిణి



**పామూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కనిగిరి అసెంబ్లీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ల గెలుపుకు వైసిపి శ్రేణులు సిద్ధంగా ఉండాలని పామూరు ఎంపీపీ గంగసాని లక్ష్మి, పామూరు ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, జిల్లా మహిళా కార్యదర్శి గాయకవాడ సుభాషిణి లు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని గడపగడపకు వారు వెళ్లి వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, నవరత్నాల పథకాలతో కలిగిన లబ్ధిని వారికి వివరించారు. ఇదే సంక్షేమం మరో ఐదేళ్లపాటు కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివల గ్రామంలో పలువురు దళిత నాయకులు వైసిపిలోకి వలసలు!

- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన వైఎస్సార్ సీపీ అభ్యర్థి సూర్య ప్రకాష్.
- యర్రపోత వరంలో గజమాలతో అభిమానులు సత్కారం.





**రామచంద్రపురం, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

రామచంద్రపురం నియోజకవర్గంలో ఎన్నికలు సమయం దగ్గర పడుతున్న తరుణంలో ప్రదాన పార్టీల్లో వలసలు జోరందుకున్నాయి. దీంతో కె గంగవరం మండలం శివల గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన పలువురు దళిత నాయకులు టిడిపిని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ పార్టీ కండువా కప్పి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వారందరినీ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో జగనన్న పాలన కోసం మరొకసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే నిరుపేదలందరికీ జగనన్న సంక్షేమ పథకాలు మరిన్ని మళ్ళీ అందించేందు దోహపడతాయని సూర్ ప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో అడవి కుమార్ , శివల గ్రామ పెద్దలు, మోర్తా శ్రీనివాస్ కమ్మనాపల్లి శ్రీ నివాస్, మోర్తా ప్రకాష్, ఊలపల్లి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**యర్రపోతవరంలో అభ్యర్థి సూర్య ప్రకాష్ ని గజమాలతో సత్కరించిన అభిమానులు**

కె.గంగవరం మండలం యర్రపోతవరంలోఎన్నికల ప్రచార ర్యాలీ కార్యక్రమానికి వచ్చిన నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ ని గ్రామంలో అభిమానులు గజమాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. స్థానిక గ్రామ, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పూలమాలలు వేసి సూర్య ప్రకాష్ కి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆపార్టీ శ్రేణులతో గ్రామంలో ప్రతి గడపగడపకు ఆప్యాయంగా అభివాదం చేస్తూ స్థానిక ప్రజల ను పలకరిస్తూ,రాబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు ముద్రను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ "ఫ్యాన్" గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ఈసందర్భంగా సఃర్య ప్రకాష్ ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు , గ్రామ పెద్దలు, నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయం

- వాసిరెడ్డి, ఆరేటి, ఆకుపాటి





**పామూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్, తిరుపతి జనసేన అభ్యర్థి ఆరిని శ్రీనివాసరావు లకు మద్దతు ప్రకటించిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కాపు జేఏసీ కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు, ఆరేటి ప్రకాష్, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్‌లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తూరు, తిరుపతిలో కూటమి అభ్యర్థులు భారీ విజయం నమోదు చేయడం ఖాయమని వారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థుల గెలుపుకు మూడు పార్టీల కార్యకర్తలు ఏకమై రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తనకు డబ్బులు ఇచ్చినట్లు నిరూపిస్తావా

**వరంగల్, ఏప్రిల్12(శ్రీచక్ర) :**

తనకు ఎప్పుడైనా డబ్బులు ఇచ్చవా?.. దమ్ముంటే నిరూపించాలని అరూరి రమేష్ కు కడియం శ్రీహరి సవాల్ విసిరారు. అరూరి రమేష్ ఒకప్పుడు తన దగ్గర సాధారణ కార్యకర్తగా ఉన్నాడని.. ఆయన్ను క్లాస్ వన్ కాంట్రాక్టర్ ను చేశానన్నారు. తన ద్వారా ఎదిగిన ఆరూరి రమేష్ తనకు వెన్నుపోటు పొడిచాడని కడయం మండిపడ్డారు.శుక్రవారం ఆయన వరంగల్ లో మీడియాతో మాట్లాడుతూ.. తన కూతురు ఇక్కడే పుట్టి పెరిగిందని.. ఇక్కడే ఉద్యోగం చేసిందని.. తన క్లాస్‌మెట్‌ను ప్రేమ వివాహం చేసుకుందని చెప్పారు. తన కూతురు.. చదువుల్లో ఎస్సీ రిజర్వేషన్ సర్టిఫికెట్‌ను ఉపయోగించుకుందని అన్నారు. మతం మారినంత మాత్రాన కులం మారదని 2017లో సుప్రీంకోర్టు ధర్మాసనం చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని తెలిపారు. పిల్లలకు తండ్రి కులం వర్తిస్తుందని.. స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ లో తన కూతురు పెళ్లి చేసుకుందన్నారు. తన పనితీరే.. తన పెట్టుబడి.. అదే తన కూతురిని గెలిపిస్తుందని చెప్పారు. మంద కృష్ణ మాదిగ కేవలం తన ఒక్కడి వెంట పడడానికి కారణం ఏంటో అర్థం కావడం లేదని.. మాదగిలకు ద్రోహం చేస్తున్న వ్యక్తి మంద కృష్ణమాదిగ అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామంటుందని.. రాజ్యాంగాన్ని మారిస్తే రిజర్వేషన్ల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.

# రోజురోజుకి పెరుగుతున్న చేరికలు





- గొట్టి గుండాలపాలెంలో వైసీపీకి భారీ షాక్
- 20 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరిక
- ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసిపి నాయకులు కార్యకర్తలు

**ఉదయగిరి/వింజమూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

కొండాపురం మండలం లోని గొట్టి గుండాల పాలెం బూత్ నెంబర్ 185 కి చెందిన సుమారు 20 కుటుంబాల వారు, వింజమూరు మండల కేంద్రంలోని బొమ్మరాజు చెరువు సమీపంలో ఉన్న తెలుగుదేశం ప్రధాన కార్యాలయం నందు ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకార్ సూచనల మేరకు క్లస్టర్ ఇన్చార్జి వెంకటాద్రి జిల్లా అధికార ప్రతినిధి యారం కృష్ణయ్య నాయుడు రైతు సంఘ అధ్యక్షులు పోలినేని రమేష్ యూనిట్ ఇంచార్జ్ రామ్మోహన్ బూత్ కన్వీనర్ వింజం చెన్నకేశవులు సారథ్యంలో టిడిపి పార్టీలో చేరారు. కాకర్ల సురేష్ వారందరికీ తెలుగుదేశం కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.

**తెలుగుదేశం పార్టీలో చేరిన వారు..**

మోదేపల్లి కొండలరావు, మోదే పల్లి బాలకృష్ణ, మోదేపల్లి రమేష్, బండారు బసవయ్య, మోదేపల్లి సురేష్, మోదేపల్లె లక్ష్మయ్య, నల్లపునేని రమేష్, బండారు వెంకటరమణ, సాదినేని సుబ్బారావు, మోదేపల్లి కృష్ణవేణి మోదేపల్లి వరమ్మ బండారు సుబరత్తమ్మ నల్లపునేని వెంకట నరసయ్య మోదేపల్లి కేశవరతమ్మ నల్లపు నేని రత్తమ్మ మోదేపల్లి భాగ్యమ్మ బండారు చెన్నమ్మ తదితరులు ఉన్నారు. అనంత ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలో కి చేరిన ప్రతి ఒక్కరికి దేశం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేస్తూ ప్రజలకు సంక్షేమం చేయించడమే లక్ష్యంగా పరితపిస్తున్న నాయకుడు ఆయన అని కొనియాడారు. అటువంటి నాయకుడు జరగనున్న సార్వత్రిక ఎన్నికలను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని అప్పుడే రాజధాని లేని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశంలోనే ఉత్తమ రాజధాని తయారు చేయగలిగే శక్తి ఆయనకే ఉందని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ఆరు పథకాలు అమలు చేస్తుందని రాష్ట్రంలోని మహిళలకు యువతకు అన్నదాతలకు ఇలా అన్ని వర్గాల వారికి అసంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని అందుకోసం మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను అలాగే ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న బయ్యపురెడ్డి రవి శంకర్ రెడ్డి

- ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి



**ఉదయగిరి/వింజమూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

వింజమూరు మండల బిజెపి సీనియర్ నాయకులు, ఎంపీటీసీగా పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓటమి చెందిన బయ్యపు రెడ్డి రవి శంకర్ రెడ్డి వింజమూరు మండల కేంద్రంలోని బొమ్మ రాజు చెరువు సమీపంలో ఉన్న ప్రధాన పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. బయ్యపు రెడ్డి రవిశంకర్ రెడ్డికి వంటేరు వేణుగోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కాకర్ల సురేష్ మరియు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ల గెలుపుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. బిజెపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి కాకర్ల వెంకట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ సభ్యులు గురజాల వెంకట రమణయ్య పాములపాటి మాల్యాద్రి కే శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ బాటలో నడిచేందుకు స్వచ్ఛందంగా రాజీనామా చేసిన వాలంటీర్లు





**రాపూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

నెల్లూరు జిల్లా రాపూరు మండలం లోని 21గ్రామపంచాయతీలకు గాను18సచివాలయాలు ఉండగా మొత్తం రాపూరు మండల గ్రామ వార్డు వాలంటీర్లు 287 మంది ఉండగా 100 మందికి కి పైగా గ్రామ వార్డు వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా పత్రాన్ని రాపూరు మండల ప్రజా పరిషత్ అధికారి సి గంగయ్య అందించారు అనంతరం వారు మీడియా సమావేశంలో జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రామ వార్డ్ వాలంటీర్ల వ్యవస్థ ప్రభుత్వం నుండి పేదలకు సేవ చేసే భాగ్యం గ్రామ వార్డ్ వాలంటీర్లకు కల్పించినందుకు ముందుగా జగనన్నకు ధన్యవాదాలు తెలుపుతూ అనంతరం నాలుగు సంవత్సరాలు నుంచి మేము ప్రజలకు సేవ చేస్తున్నాం మమ్మల్ని ప్రజలకు సేవ చేయనివ్వకుండా ప్రతిపక్షులు బురదజల్లే ప్రయత్నం చేయడం బాధాకరం మేము జగన్మోహన్ రెడ్డి వెంటే ఉంటాం ఆయన గెలుపే మా లక్ష్యం అదే విధంగా వెంకటగిరి నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రామ్ కుమార్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించి మరలా జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చేసుకుంటాం అని తెలిపారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన వినాయక జూనియర్ కళాశాల విద్యార్థులు



**రాపూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని వినాయక జూనియర్ కాలేజ్ ఇంటర్మీడియట్ 2024 ఫలితాలలో మండలం ఫస్ట్ వచ్చిన విద్యార్థులు ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం ఫలితాల్లో MPC లో 1000/954 మార్కులు సాధించిన విద్యార్థి కె సుజల రాజ్ CECలో 1000/848 ఎం పావని వీరు రాపూరు మండలం ఫస్ట్ మరియు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో కూడా రాపూరు మండలం ఫస్ట్ MPCలో 460/442 మార్కులు సాధించిన విద్యార్థి ఎస్.కె అఖిల్ వీరికి ఈ సందర్భంగా రాపూరు మండలం ఫస్ట్ ర్యాంక్స్ సాధించిన వినాయక జూనియర్ కాలేజ్ విద్యార్థు కు వినాయక క జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ ఎం.మురళీమోహన్ రెడ్డి సిహెచ్.శంకర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఎం. మురళీమోహన్ రెడ్డి మాట్లాడుతూ మేము చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని కష్టపడి చదివి మా కాలేజీకి ఉత్తమ ఫలితాలను తీసుకొచ్చిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ కె.సుజల రాజ్ అనే విద్యార్థి నెల్లూరు HCL Tech bee నిర్వహించిన పోటీ పరీక్షల్లో మొదటి ర్యాంక్ సాధించారు ఇది మా కాలేజీకి చాలా గర్వకారణంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో వినాయక జూనియర్ కాలేజ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆనంపై ఫైర్ అయిన పాప కన్ను మధుసూదన్ రెడ్డి

**రాపూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

వైఎస్సార్ సీపీ బహిష్కృత ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డికి నీతి లేదని అవినీతి మాత్రమే తెలుసని ప్యాకేజీలు తీసుకొని పార్టీలు మారారు అని వైఎస్సార్ సీపీ సీనియర్ నేత రాపూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాపకన్ను మధుసూదన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.. నెల్లూరు జిల్లా రాపూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పాపకన్ను మధుసూదన్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనం రామనారాయణరెడ్డి చిప్ ట్రిక్స్,చిప్ పాలిటిక్స్ ప్రజలందరికీ తెలుసన్నారు..రాపూరు నియోజవర్గం ఉన్నపుడు ఆనం రామనారాయణరెడ్డి ఎమ్మెల్యే గా మంత్రి గా చేసిన ఇక్కడ అభివృద్ధి ఏమి జరగలేదన్నారు..వైఎస్సార్ సీపీ బీఫార్మ్ మీదా ఎమ్మెల్యే గెలిచి నీచ రాజకీయాలు చేయడంతో జగన్మోహన్ రెడ్డి పార్టీ నుంచి బహిష్కరించారన్నారు..రాపూరు లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలివెళ్లేలా చేశారన్నారు.. ఆనం ఆర్థిక మంత్రిగా ఉన్నపుడు ఎస్.ఎస్ కేనాల్ ఎందుకు పూర్తి చేయలేకపోయారు అని ప్రశ్నించారు..20 సంవత్సరాల క్రితం ఎస్సిలకు ఇచ్చిన భూములను రద్దు పరచి నీ భినామిలకు ఇచ్చిన సంగతి మర్చిపోయారా అని ఎద్దవా చేశారు..అల్తూరుపాడు రిజర్వాయర్ పనులు అడ్డుకొని కాంట్రాక్టర్ కి వచ్చే ఆదాయం కన్నా ఎక్కువ డిమైండ్ చేయడంతో పనులు ఆపేసి కాంట్రాక్టర్ పరారయ్యాడన్నారు..రేపు 14 వ తేదీ రాపూరు లో ఆనం ఏదో కుట్ర తో మీటింగ్ ఏర్పాటు చేస్తున్నారని టీడీపీ నాయకుడు గంగప్రసాద్ వద్ద ఆనం రామనారాయణరెడ్డి ప్యాకేజి తీసుకొని రాపూరు ప్రజల జీవితాలతో ఆటలు అడలని చూస్తున్నారని అది మీ తరం కాదన్నారు..వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇంటిళ్లపాది మంచి పదవులు అనుభవించి పార్టీకి ద్రోహం చేయడం మంచి పద్ధతి కాదన్నారు.. ఈ కార్యక్రమంలో జేసిఎస్ లక్ష్మీనారాయణ రెడ్డి పోలంరెడ్డి పెంచల్ రెడ్డి దుగ్గిరెడ్డి నరసింహారెడ్డి బొడ్డు మధుసూదన్ రెడ్డి అబ్దుల్ గని బుజ్జి రెడ్డి కొప్పల లీలా మోహన్ రెడ్డి ఆరిఫా బెగం కలపాటి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పసుపుబోర్డు ఏర్పాటుపై అస్పష్టత

**నిజామాబాద్,ఏప్రిల్12(శ్రీచక్ర):**

మోడీకి పసుపు బోర్డు ఇవ్వడం ఇష్టం లేదని అందుకే జీవోలో ఎక్కడ బోర్డు ఏర్పాటు చేస్తున్నారో స్పష్టత లేదని కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల కోసం అరవింద్ ఒక బాండు రాస్తే.. మోడీ ఒక బాండు ఇచ్చాడని విమర్శించారు. ఐదు సంవత్సరాలు ఎంపీగా ఉండి షుగర్ ఫ్యాక్టరీ తెరిపించని అరవింద్ ఇప్పుడు సహకరిస్తే నెల రోజుల్లో తెరిపిస్తాను అనడం విడ్డూరంగా ఉందని జీవన్ రెడ్డి అన్నారు.

# ఉమ్మడి అభ్యర్థి సుభాష్ గెలుపు కోసం కాజులూరు బిజేపి శ్రేణులు శ్రీకారం!

- కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు వీరబాబు ఆధ్వర్యంలో జనసేన నేతలతో బేటీ భవిష్యత్ కార్యాచరణపై చర్చలు

**రామచంద్రపురం, ఏప్రిల్12(శ్రీచక్ర) :**



కాజులూరు మండలంలో ఎన్డీఏ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ గెలుపు కోసం మద్దత్తు గా కాజులూరు బీజేపీ శ్రేణులు శ్రీ కారం చుట్టారు. ఈమేరకు శుక్రవారం మండల బీజేపీ అధ్యక్షుడు సలాది వీరబాబు ఆద్వర్యంలో ఆపార్టీ శ్రేణులు జనసేన నేతలతో బేటి అయ్యారు. ఈసందర్భంగా వీరబాబు మాట్లాడుతూ ఎన్డీయే అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ నియోజకవర్గంలో బారీ మెజార్టీ వచ్చేలా పనిచేస్తామని అన్నారు. తమ బిజెపి పార్టీకి జగన్నాదగిరిలో మహిళా ఎంపిటిసిలు సభ్యురాలు ఉన్నారని నాడు వైసీపీ కి వ్యతిరేకంగా అక్కడ తాము పనిచేసి తమ అభ్యర్థిని గెలిపించు కకున్నామని నాడు అక్కడ అనుభవంతో ప్రస్తుతం ఎన్డీయే అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ ని తమ పార్టీ శ్రణులంతా ఐకమత్యంతో తమవంతు కృషి చేసి బారీ మెజార్టీ తోగెలిపిస్తామని అన్నారు శుక్రవారం వీరబాబు ఆద్వర్యంలో జనసేన రామచంద్రపురం ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ,జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న,తదితర నాయకులను యువ మోర్చా మండల అధ్యక్షులు నిమ్మన రాజేష్, మండల కార్యదర్శి బండారు సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శిలు పుణ్యమంతుల శివాజీ పోలిశెట్టి శ్రీనివాస్ లు కలిసి ఎన్నికల్లో నిర్వహించాల్సిన తదితర అంశాలపై చర్చించారు.



# అధికార పార్టీ నేతల కనుసనల్లోనే మైనింగ్ అధికారులు

- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

**గూడూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ జిల్లా మైనింగ్ అధికారులు అధికార పార్టీ నేతల కనుసనల్లోనే పనులు చేస్తున్నారని గూడూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ ఆరోపించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలతో కలిపి నిర్వహించిన విలేకరుల సమావేశంలో సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ పరిధిలో క్వార్ట్జ్, పలస్పర్ వ్యాపారం చేస్తున్నటువంటి సుమారుగా 100 ఎండియల్ లు ఉన్నప్పటికీ, అధికార పార్టీ నేతలకు సంబంధించి శిస్తు చెల్లిస్తున్నావంటి ఐదు,ఆరు ఎండియల్ లుకు మాత్రమే వారు వ్యాపారం చేసుకునే విధంగా ఏర్పాటుచేసి మిగిలిన వారి అందరి ఎండియల్ లు వ్యాపారం చేసుకోకుండా నిలుపుదల చేయడం దారుణమైన విషయమని.., ప్రస్తుతం రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ ఇంకా అధికార పార్టీ నేతలు చెప్పినట్టు మైనింగ్ అధికారులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ప్రతి ఎండియల్ వ్యాపారస్తులు దగ్గర సుమారుగా 50 నుంచి 75 మంది దినసరి కూలికి వెళుతుంటారని నేడు ఆ కూలి పనులు చేసుకుంటున్నా వారి పొట్ట కొట్టడం ఈ అధికార పార్టీకే చెల్లిందని దుయ్యబట్టారు. కొంతమంది ప్రవేట్ వ్యక్తులు ఎగుమతి అవుతున్న పలస్పర్,క్వార్ట్జ్ లారీలను మార్గమధ్యంలో ఆపి వారికి శిస్తు కట్టారా లేదా అని పరిశీలించుకుని బహిరంగ దందా చేస్తుంటే పోలీసు వారు కూడా నిమ్మకు నీరుతున్నట్టు వ్యవహరించడం సరైనది కాదన్నారు. జిల్లా డిఎమ్ఓ ఇప్పటికైనా మేలుకొని జరుగుతున్నటువంటి అక్రమ దందాను ఆపకుంటే ఎండియల్ వ్యాపారస్తులతో కలిసి పోరాటానికి సిద్ధమవుతామని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆరోజు మీరు కేసులలో చిక్కుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జనసేన జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ మాట్లాడుతూ అధికార పార్టీ ఆగడాలకు దినసరి కూలీ పనులు చేసుకుంటున్నటువంటి పేదవారు నష్టపోతున్నారని ఈ అక్రమ దందా కోసం అధికార పార్టీకి చెందిన కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు గూడూరు రెండో పట్టణంలో ఒక ఆఫీసు కూడా తెరిచి ఉన్నారని ఇప్పటికైనా జిల్లా డీఎంవో మరియు పోలీసు వారు వారి పైన దృష్టి సారించుకుంటే కూటమి ద్వారా ఉద్యమం చేపట్టవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి గిద్దలూరు మనోజ్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు రహీం ఇజ్రాయిల్ నాలి మధుసూదన్ యాదవ్ మేక శివ కుమార్ యాదవ్ రావురూ సురేంద్ర,జనసేన నాయకులు పేటేటి చంద్రనీల్ తదితరులు పాల్గొన్నారు.



## మేరీగ మురళి అన్న గెలుపు కోసం కృషి చేస్తా

- విశ్వసనీయత కావాలా లేదా అవిశ్వసనీయత కావాలా ఓటరే తేల్చాలి సమయం ఆసన్నమైంది
- వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి పిలుపు




**కోట, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

గూడూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి మేరీగా మురళి అన్న గెలుపు కోసం కృషి చేస్తానని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి నివాసం వద్ద ఆయన మాట్లాడుతూ మే నెలలో జరగనున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి మేరీగ.మురళి అన్నను గెలిపించడానికి వైసిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులును కలిసి కష్టపడి పని చేయాలని అన్నారు. గ్రామాల్లో తిరుగుతున్న టిడిపి నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై లేనిపోని కల్లబొల్లి కల్పితాలు సృష్టిస్తున్నారని, ప్రజలు అవన్నీ నమ్మకూడదన్నారు.ఈ విధంగా పలు పంచాయతీలోని ఓటర్లందరు అవగాహన చేసుకోవాలని అన్నారు.ప్రతి నెల ఒకటో తేదినే తీసుకునే పింఛన్ ఒక్కసారిగా ఎన్నికల కోడ్ వచ్చేసరికి మూడు రోజుల వరకు ఎలా ఆలస్యం అయిందోనని గుర్తు చేశారు.ఇలాంటి ఆటంకాలు తలెత్తకుండా ఉండాలంటే ఓటర్ల అందరూ రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆంధ్రప్రదేశ్ కు రెండవసారి ముఖ్యమంత్రి ని చేసుకోవాలని తెలిపారు. ప్రతిఒక్కరు అంతర్గతంగా విశ్లేషణ చేసుకుని అమూల్యమైన ఓటును సద్వినియోగం చేసుకుని ప్రతిపక్షంలో ఉండే టీడీపీ పార్టీ కి బుద్ధి చెప్పాలన్నారు. అంతేకాకుండా టీడీపీ,జనసేన,బీజేపి,వామ పక్షాలు అన్నీ కలిసి జగన్మోహన్ రెడ్డి ని ఓడించాలని ఓడించాలని గ్రామాల్లో అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో ఉండే ప్రజలకు మీ కుటుంబంలో న్యాయం జరిగివుంటేనే తమకు ఓటు వేయమని చెప్పే విశ్వసనీయత గల నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఈ సందర్భంగా తెలియజేశారు.రాష్ట్రానికి అలాంటి నాయకుడు కావాలా... లేదా ఎన్నికల ముందు అబద్ధపు హామీలు ఇచ్చి నెరవేర్చకుండా ఉండే నాయకుడు కావాలా మీరే నిర్ణయించుకోవాలని... ప్రస్తుతం ఆ సమయం ఆసన్నమైందని అన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి వచ్చినప్పటి నుండి మొదటగా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలుగా సపరేట్ అవ్వడం,తక్షణమే కరోనా సంభవించడం జరిగిందని, రాష్ట్ర అభివృద్ధిలో ఇవి రెండు మైనస్ లే అయినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ధైర్యంగా ప్రజలకు ఎలాంటి ఆర్థిక పరిస్థితులు తలెత్తకుండా ధైర్యంగా పరిపాలన విధానాన్ని కొనసాగించడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రజలందరూ ఇలాంటి విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి రాష్ట్రంలో వైసీపీ పార్టీ తప్ప మరొక పార్టీ ఉండకుండా రాబోవు ఎన్నికల్లో మీ విశ్వరూపం దాల్చాలన్నారు.

## గురుకులంలో ఇంటర్మీడియట్ ఫలితాలు సంతోషదాయకం

- ప్రిన్సిపాల్ అద్దూరి వెంకటేశ్వర్లు వెల్లడి



**కోట, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న మొదటి ద్వితీయ సంవత్సరాల ఫలితాలు రావడం తెలిసిందే. ఈ సందర్భంగా శుక్రవారం కోట ఎస్సీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అద్దూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 55 మంది విద్యార్థులకు గాను ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో 52 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారన్నారు.మొదటి సంవత్సరంలో ఏ గ్రేడ్ 40 మంది,బి గ్రేడ్ 10 మంది, సి గ్రేడ్ 1,డి గ్రేడ్ 1 లుగా వచ్చాయన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ బైపీసీ గ్రూపుల్లో 60 మందికి గాను 58 మంది విద్యార్థులు పాస్ అయినట్లు తెలిపారు.ద్వితీయ సంవత్సరంలో ఏ గ్రేడ్ 34 బి గ్రేడ్ 24 లు వచ్చాయన్నారు. అంతేకాకుండా ఎంపీసీ లో 456,బైపీసీ లో 393 మార్కులు,ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ 938, బైపీసీ లో 919 మార్కులు సాధించారాని తెలిపారు. అనంతరం తిరుపతి జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గృహాలన్నిటిలో అత్యధిక మార్కులు సాధించిన వారిలో మూడవ స్థానం దక్కిందన్నారు.

## అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న అధికారులను వెంటనే తొలగించాలి

- ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు



**గూడూరు రూరల్, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

అధికార పార్టీ అండతో సిండికేట్ గా ఏర్పడి ఎండీఎల్ లైసెన్స్ దారుల నుంచి అక్రమ వసూళ్లు చేస్తున్న వారితో పాటు, వారికి సహకరిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు డిమాండ్ చేశారు. మైనింగ్ అధికారుల అండదండలతో మైనింగ్ సిండికేట్ మాఫీయా చేస్తున్న అరాచకాల నుంచి కాపాడుకునేందుకుకు జనసేన పార్టీ మద్దత్తు కావాలని మినరల్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం జనసేన పార్టీ నాయకులకు వినతిపత్రం అందజేసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియచేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో సుమారు 100 మందికి క్వార్జ్ మరియు ఫాల్సూర్ మైన్స్ లకు అనుమతులు మంజూరు చేసి ఉండగా,సిండికేట్ మాఫీయా ప్రోద్బలంతో అధికారులు కేవలం ఐదు, ఆరు మంది మాత్రమే వ్యాపారం చేసుకునేందుకు అనుమతులు ఇచ్చి మిగిలిన వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా బ్లాక్ చేయడం జరిగిందన్నారు. లోడు తో వెళుతున్న వాహనలను సిండికేట్ పేరుతో ప్రయివేటు వ్యక్తులు ఆపి అక్రమంగా జె టాక్స్ పేరిట వసూళ్లు చేస్తున్నారని, ప్రశ్నిస్తే దాడులకు దిగడం దారుణమన్నారు. జె.మాఫియా చేస్తున్న అక్రమాల పై చర్యలు తీసుకోవాలని మైనింగ్ డీడీ, డీఓఏం, జిల్లా కలెక్టర్ కి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ వారు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనమన్నారు. న్యాయస్థానాల ఉత్తర్వులను ఖాతరు చేయకుండా సిండికేట్ మాఫీయా కు అండగా అధికారులు నిలవడం సిగ్గు చేటన్నారు. మైనింగ్ మాఫియా కు అండగా ఉన్న అధికారుల పై ఎన్నికల కమిషన్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడంతో పాటు ఏండీఎల్ అసోసియేషన్ న్యాయంగా వ్యాపారం చేసుకునేందుకు జనసేన పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లోజనసేన నాయకులు చంద్రనీల్, ఎం డీ ఎల్ అసోసియేషన్ సభ్యులు మధు యాదవ్, జనసైనికులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీ ప్రగతి విద్యార్థుల ప్రభంజనం



**కోట, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని శ్రీ ప్రగతి ఇంటర్మీడియట్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ నందు తన్విత 983 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా,గీతికా లక్ష్మీ సాయి 980 మార్కులు ద్వితీయ స్థానం సాధించారు.మొత్తం 128 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 121 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.అదేవిధంగా జూనియర్ ఎంపీసీ గ్రూపు నందు 470 మార్కులకు 457 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా బైపీసీ గ్రూపు నందు ఆశ్రిత 440 మార్కులుకు 431 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. సీనియర్ సీఈ సీ నందు మల్లీశ్వరి 907 మార్కులతో ప్రథమ స్థానం సాధించాన్నారు.జూనియర్ సీ ఈ సీ నందు పల్లవి 418 మార్కులతో ప్రథమ స్థానం సాధించందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులను కళాశాల చైర్మన్ పసుపులేటి.కిషోర్ అభినందించారు.

## సమస్యాత్మకమైన గ్రామాల్లో చైతన్యవంతం

- పోలీసు శాఖ అప్రమత్తం.. ఎన్నికల నిర్వహణకు పోలీసు బలగాలు



**కోట, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని కొత్తపట్నం గోవిందపల్లి సిద్దవరం కర్లపూడి గ్రామాల్లో వాకాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు ముమ్మరం అయ్యాయి.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది.ఈ సందర్భంగా వాకాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమస్యాత్మకమైన పంచాయితీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఆర్పిఎఫ్ ప్రత్యేక పోలీసు బలగాలతో చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే పలు గ్రామాల్లోని కూడలిలో కవాతు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోట ఎస్ఐ పి నాగబాబు, వాకాడు,చిట్టమూరు మండలాల ఎస్ఐలు,సిఆర్పి బృందం పాల్గొన్నారు.

## వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో భీమాలపై అవగాహన

**కోట, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ(ఆర్థిక అక్షరాస్యత కేంద్రం) ఆధ్వర్యంలో ఆ సంస్థ కోట మండల కౌన్సిలర్ గోవిందు కిరణ్ కుమార్ పలు బీమా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.శుక్రవారం కోట మండలం కోటలో ఉపాధి హామీ పథకంలో పనులు నిర్వహిస్తున్న ఉపాధి కూలీలకు కౌన్సిలర్ కిరణ్ కుమార్ బీమా పథకాల గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ సురక్ష బీమా యోజన వార్షిక ప్రీమియం 20 రూపాయలు చెల్లించి ప్రమాద బీమా చేసుకుంటే రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా లభిస్తుందని,జీవనజ్యోతి బీమా యోజన పథకం ద్వారా వార్షిక ప్రీమియం 436 రూపాయలకు రెండు లక్షల రూపాయల జీవిత బీమా లభిస్తుందని, అటల్ పెన్షన్ యోజన పథకం అతి




తక్కువ పెట్టుబడి వృద్ధాప్యంలో అధిక ప్రయోజనాలు లభిస్తాయని,సంస్థ కోట మండల కౌన్సిలర్ కిరణ్ తెలిపారు, అదేవిధంగా డబ్బులు ఎలా వాడుకోవాలి, ఎలా ఖర్చు పెట్టాలి, డబ్బును ఎలా పొదుపు చేసుకోవాలి అనే అంశాలపై అవగాహన కలిగిస్తూ, సైబర్ క్రైమ్ తీసుకునేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

శ్రీచక్ర

శనివారం । ఏప్రిల్ । 13 । 2024

Saturday । 13 । April । 2024

email: sreechakratelugu@gmail.com



# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆదరించండి





- ఎమ్మెల్సీ మేరుగా మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి

**గూడూరు రూరల్, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

ఎన్నికలలో ప్రచారంలో భాగంగా గూడూరు మున్సిపాలిటీలోని శుక్రవారం సాయంత్రం 12 వార్డులలో ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరి పాలన సాగిస్తున్నారని,మహిళా సంక్షేమానికి పెద్దపీఠ వేసేలాఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తు న్నారని పేర్కొన్నారు.మహిళల సంక్షేమానికి వైయస్ఆర్ చేయూత,వైయస్ఆర్,ఆసరా,కాపు నేస్తం,అమ్మఒడి,జగనన్న తోడు, వైయస్సార్ సున్నావడ్డీ,డ్వాక్రా రుణాలు తదితర పథకాల ద్వారా మహిళల ఆర్థిక సాధికా రతగా పెద్దపేఠ వేస్తున్నారని తెలిపారు.అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డిని పేర్కొన్నారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మెరుగ మురళీధర్ ను ఆదరించాలని అత్యధిక మెజార్టీతో తన తండ్రి విజయానికి దోహదపడాలన్నారు. ప్రజల ముంగిట పాలనకే సచివా లయం,వాలంటరీ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని తెలి పారు.రాష్ట్ర అభివృద్ధి జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని కొన్నియాడారు. జగనన్న విద్యా దీవెన పథకంద్వారా ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు విద్యను అందిం చారని తెలిపారు.విదేశీ పెట్టుబడులతో ఎన్నో కంపెనీలు రాష్ట్రానికి తీసుకువచ్చి నిరుద్యో గ యువతకు ఉపాధి కల్పించాల ని తెలిపారు.దేశంలోనే మొట్టమొదటి సారిగా,రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య వివరాలను నమోదు చేసి, అవసరమైన వారందరికీవైద్యం అందించడం జరిగిందన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్య వైద్య పరీక్షలను నిర్వహించి,మందులను ఉచితం గా అందజేయడం జరిగిందన్నారు దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటి వద్దకే వైద్యాన్ని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అందిం చారన్నారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇప్పటికే వైద్యా న్ని ప్రజలవద్దకు చేర్చిన ముఖ్య మంత్రి, ఆరోగ్యసురక్ష ద్వారా స్పెషలిస్టు సేవలను సైతం గ్రామా ల్లోకి తెచ్చారన్నారు.డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ,108 ద్వారా వైద్యాన్ని పేదప్రజలకు అందిస్తే,ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి దానిని మరింత చేరువ చేర్చారని కొనియాడారు. ప్రజల సుఖ సంతోషాలే వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని,అవ్వ తాతలు,వితంతువులు,వికలాంగులకు దేశం లోనే రూ”3 వేలు పెన్షన్ అందిస్తు న్న ఏకైకరాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఈ ఘనత ఒక సీఎం జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు.జగన్మోహన్ మోహన్ రెడ్డి,పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచి మాట నిలబెట్టుకున్నార న్నారు.జగన్ పాలనలో అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయన్నా రు ఈ కార్యక్రమంలో నాయకులు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిడిశ్రీనివాసులు తిరుపతి జిల్లా, బీసీ సెల్ కన్వీనర్ బట్ట గోపి యాదవ్. 12 వార్డ్ కన్వినర్ జమళ్ళ వాసు,,మాజీ కౌన్సిలర్ జమళ్ళ సుకన్య,, మోదీబోయిన సురేష్,, విజయ..మైనార్టీ నాయకులు ఎస్కే రఫీ. అల్తాఫ్ షబ్బీర్ భాష ఒకటో వార్డు కన్వీనర్ బొడ్డు జయరామయ్య. సోషల్ మీడియా కన్వీనర్ దుగ్గన వినోద్ కుమార్. కొట్టు అశోక. బట్టా శివ,చింతల శ్రీనివాసులు దాసరి వెంకటేశ్వర్లు. గురవయ్య, సతీష్ రెడ్డి, గోవర్ధన్ ,సునీల్ రెడ్డి ,యస్వంత్,మురళి ,షాబీరపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మద్యపాన నిషేధంతో జగన్ లక్ష కోట్లు లూటీ చేశారు

**గూడూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

గూడూరు పట్టణం లోని పార్టీ కార్యాలయం నందు మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ మద్యపాన నిషేధం పేరుతో జగన్ రెడ్డి లక్ష కోట్లు లూటీ చేశారు.కల్తీ మద్యంతో వేల మంది మహిళల మంగళసూత్రాలను తెంచిన వ్యక్తి జగన్ రెడ్డి జే బ్రాండ్ల ద్వారా దోచుకున్న లక్షల కోట్ల డబ్బును కంటెనర్ల ద్వారా ఎన్నికలు వైసీపీ నాయకులు తరలించారు మద్యపాన నిషేధం అని చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వమే మద్యం అమ్మేలా చర్యలు చేపట్టారు 2020 లో క్రిసిల్ చేసిన సర్వే ప్రకారం ఏపీలో దాదాపు 34.5 % మంది మద్యం సేవిస్తున్నారని తేలింది.2021 లో నేషనల్ ఫామిలీ హెల్త్ సర్వేలో కూడా ఏపీలో దాదాపు 31.4 % మంది మద్యం సేవిస్తున్నారని స్పష్టం అయ్యింది.మద్యపాన నిషేధంపై హామీ ఇచ్చిన జగన్ రెడ్డి నేటికీ ఒక్క డీ- అడిక్షన్ సెంటర్ ని కూడా ప్రారంభించలేదు.ఐదేళ్లలో మద్యం సేవించే వారి సంఖ్య పెరిగిందే కానీ తగ్గిన ధాఖలాలు లేవు.మద్యం మాఫియా ద్వారా “జె గ్యాంగ్ “ లక్ష కోట్లను అప్పనంగా కొట్టేసింది.జగన్ రెడ్డి లక్షల కోట్లు అవినీతి చేయడం కోసమే మద్యం అమ్మకాల్లో డిజిటల్ పేమెంట్లను నిషేధించారు జగన్ హయాంలో మద్యం బ్లాక్ మార్కెట్ లో విచ్చలవిడిగా సరఫరా అవుతోంది.మద్యం బ్లాక్ మార్కెట్ అమ్మకాల డబ్బు అంతా తాడేపల్లి ప్యాలెస్ కు తరలిపోతుంది.జగన్ రెడ్డి సోదరుడు వైఎస్ అనిల్ రెడ్డి మద్యం వ్యాపారంలో ఆరితేరి పోయారు. ఆయన రాష్ట్రంలో మద్యం తయారీ కంపెనీలను నియంత్రిస్తున్నారు.ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి కనుసన్నల్లోనే రాష్ట్రంలో మద్యం మాఫియా అరాచకాలు నడుస్తున్నాయి.ఎన్నికల సమయంలో అక్రమంగా వైకాపా అభ్యర్థులకు మద్యం సరఫరాకు ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి ప్రణాళికలు రచించారు.ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డిని విధుల నుంచి తొలగించాలి నిబంధనలకు విరుద్ధంగా 9 నవంబర్ 2021 న రాత్రికి రాత్రే 312, 313 జీవోలను తీసుకుని వచ్చారు.మద్యం అమ్మకాల మీద వచ్చే ఆదాయాన్ని కూడా జగన్ రెడ్డి



మరో ఇరవై ఏళ్లకు తాకట్టు పెట్టాడు. అంటే వచ్చే 20 ఏళ్ల వరకు మద్యపాన నిషేధం అమలు కాకుండా చేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి జాతీయ, ఆర్ అండ్ బీ రహదారులకు సమీపంలో మద్యం దుకాణాలు ఉండకూడదనే సుప్రీం కోర్టు ఉత్తర్వులను కూడా జగన్ ప్రభుత్వం భేఖాతరు చేసింది జగన్ రెడ్డి జే బ్రాండ్ కారణంగా జంగారెడ్డి గూడెంలో 25 మంది మరణించారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి, జగన్ ట్రబుల్ ఇంజన్ సర్కార్ పోయి ఎన్డీఏ కూటమి డబుల్ ఇంజన్ సర్కార్ రావడం తథ్యం ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అద్యక్షులు తాతపూడి ఇస్రాయెల్ కుమార్,నియోజకవర్గ మైనారిటీ అద్యక్షులు యండి అబ్దుల్ రహీం, ఎస్ సి అద్యక్షులు ఏసుపాక పెంచలయ్య,నాలి మధుసుధన్ రావు, జిల్లా జనసేన కేర్ టేకర్ తీగల చంద్ర శేఖర్,ఇంద్రవర్ధన్, చంద్ర నీల్, బీజేపీ నాయకులూ మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేటు పడుతున్న అభిమానం వీడరా ?

- ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్, క్లాప్ మిత్రాలు



**ఎర్రగొండపాలెం, ఏప్రియల్ 12 (శ్రీచక్ర) :**

ఎన్నికల ప్రచారంలో వాలంటీర్లు పాల్గొన కూడదని ఎన్నికల కమిషనర్ నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీని ఆ ఆదేశాలను అతిక్రమిస్తూ త్రిపురాంతకం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బిచ్చపొగు. శ్యాంసన్ అనే వాలంటీర్ తో పాటు అదే గ్రామంలో పని చేస్తున్న క్లాప్ మిత్రాలు( పారిశుధ్య కార్మికులు) లైన ఎనిబెర. మోషే, నూనె అనోజిరావు అను వారు శుక్రవారం జరిగిన వైసిపి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

# వేటు పడుతున్న అభిమానం వదలదా ?

- ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్



**ఎర్రగొండపాలెం, ఏప్రియల్ 12 (శ్రీచక్ర) :**

ఎన్నికల ప్రచారంలో వాలంటీర్లు పాల్గొన కూడదని ఎన్నికల కమిషనర్ నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీని ఆ ఆదేశాలను అతిక్రమిస్తూ త్రిపురాంతకం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మచ్చ వెంకట నారాయణ అనే వాలంటీర్ శుక్రవారం జరిగిన వైసిపి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

## మద్యంమత్తులో విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్

**సంగారెడ్డి,ఏప్రిల్12(ఆర్ఎన్ఎ):**

సంగారెడ్డిజిల్లా పటాన్‌చెరులో మద్యం మత్తులో విద్యుత్ టవర్ ఎక్కి ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. వివరాల్లోకి వెళ్తే..బండ్లగూడకు చెందిన ఖదీర్ బైకు చోరీకి గురైందని గురువారం రాత్రి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్‌లో కిటికీకి తలబాదుకున్నాడు. పోలీసులు అతడిని సముదాయించి దవాఖానకు తీసుకెళ్లారు. అయితే హాస్పిటల్ నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. కుటుంబ సభ్యులు నచ్చజెప్పడంతో కిందకు దిగాడు.

# ఉమ్మడి అభ్యర్థి సుభాష్ గెలుపే లక్ష్యంగా ఐకమత్యంగా పనిచేద్దాం!

- కొత్త ఒటర్లలో నూ చైతన్య తీసుకురావాలి.
- కూటమి పార్టీల నేతలతో అభ్యర్థి సుభాష్ సమావేశం!
- పార్టీ కార్యాలయంలో అభ్యర్థి గెలుపు కోసం దిశ నిర్దేశం.
- ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై చర్చ.

**రామచంద్రపురం, ఏప్రిల్12(శ్రీచక్ర) :**

రామచంద్రపురం నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యం గా మనమంతా ఐకమత్యంగా పనిచేద్దామని జనసేన, టిడిపి, బిజేపి పార్టీల నేతలు ముక్తకంఠంతో నినాదాలు చేశారు.అలాగే నియోజకవర్గంలో నూతనంగా ఓటు హక్కు పోందిన విద్యా వంతులైన ఓటర్లలో చైతన్యం తీసుకోవాలని కూటమి అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ కోరారు .ఎన్నికల సమయం దగ్గర పడుతున్న తరుణంలో రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన టీడీపీ, జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి వాసంశెట్టి శుభాష్ ఆధ్వర్యంలో కూటమికి చెందిన ఉమ్మడి మండల అధ్యక్షులు, క్లస్టర్లు ,బూత్ ఇంచార్జి లు బూత్ ఏజెట్లు తో సమావేశం నిర్వహించారు.ఈమేరకు శుక్రవారం రామచంద్రపురంలో గల పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని గల ఆయా పార్టీల ముఖ్య నేతలు సమావేశానికి హజరయ్యారు.ముందుగా కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ అందరినీ పరిచయం చేసుకున్న అనంతరం సమావేశంలో రానున్న ఎన్నికల్లో ఆయాపార్టీలకు చెందిన మండల అద్యక్షులు, క్లస్టర్స్, భూత్ ఇంచార్జు ,ఏజెంట్లు ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నియమ నిబంధనలపై సమావేశంలో చర్చించారు.ఇటివల నియోజకవర్గ పరిధిలో సుమారుగా 9వేలమంది కొత్తగా ఓటు హక్కు పోందారని వారంరికి ఓటు విలు తెలిసేలా అవగాహన కలిగించి రానున్న ఎన్నికల్లో ప్రలోభాలకు లొంగకుండా చైతన్య పరచాలని సుభాష్ చూచించారు. ఇందుకోసం త్వరలోనే కొత్త ఓటర్లతో రామచంద్రపురంలో బారీ సమావేశం ఎర్పాటు చేసుకోనేందుకు సన్నహాలు చేస్తున్నారు.అలాగే కూటమి అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ గెలుపు కోసం అందరూ ఐకమత్యంగా ఉండి ప్రజల్లోకి వెళ్ళి ఒటర్లను తమ అభ్యర్థికి మద్దత్తు పలికేలా ప్రతీఒక్కరూ పాటు పడాలని సమావేశంలో దిశ నిర్దేశంతో పలు అంశాలపై చర్చించారు.అనంతరం సమావేశానికి హజరైనవారందరూ చేయి కలిపి ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేసేందుకు ముక్తకంఠంతో సుభాష్ కు జై జై అంటూనినాదాలుచేసారు.





ఈసందర్భంగా వారందరినీ సుభాష్ అభినందించారు.





# అధికారం ఇస్తే అభివృద్ధి చేస్తా





- బుధవారపేటలో టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం

**కర్నూలు, ఏప్రిల్ 12(శ్రీచక్ర):**

తనకు ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే ప్రజలందరూ తన పనితీరు చూస్తారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం రాత్రి నగరంలో 15వ వార్డు బుధవారపేటలో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తనను గెలిపిస్తే కర్నూలును ఎంతో అభివృద్ధి చేస్తానని ప్రజలతో చెప్పారు. మహిళల సంక్షేమం, అభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉందన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక పెన్షన్ రూ.4 వేలు అందజేస్తామన్నారు. పేద ప్రజల కష్టాలు తీరాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని చెప్పారు. ఐదేళ్లలో ప్రజలకు తాగునీటి సమస్యలేకుండా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మాటిచ్చారు. కర్నూలులోని వీధివీధిలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ఆరు గ్యారెంటీలు రూపొందించినట్లు వివరించారు. తాను గెలిచి తమ ప్రభుత్వం వచ్చాక టీడీపీ సూపర్ సిక్స్ పథకాలతోపాటు ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు చేస్తానన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ఉచిత ఇసుక విధానం అమలుచేసి భవన నిర్మాణ రంగాన్ని ఆదుకుంటామన్నారు.

**సమస్యలు మొరపెట్టుకున్న ప్రజలు..**

టీజీ భరత్ భరోసా యాత్రలో భాగంగా బుధవారపేటలో పర్యటించిన టీజీ భరత్‌కు ప్రజలు సమస్యలు మొరపెట్టుకున్నారు. కాలువలు, రోడ్లు, వీధి లైట్లు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, తాగునీరు సమస్యలు అన్ని పరిష్కరించాలని వేడుకున్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలని పలువురు వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైనప్పటికీ పెన్షన్లు అందడం లేదని తమ బాధను చెప్పుకున్నారు. ప్రజల సమస్యలు విన్న టీజీ భరత్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వంలో అర్హులకు న్యాయం జరగలేదన్నారు. అందుకే ఓటు వేసేటప్పుడు ఎలాంటి వ్యక్తికి ఓటు వేస్తే మంచి జరుగుతుందో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. తన ఆరు గ్యారెంటీల్లో ఈ సమస్యలు అన్ని పొందుపరిచానని.. తనను గెలిపిస్తే వీటన్నింటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పామన్న, అబ్బాస్, రామాంజనేయులు, కార్పొరేటర్ పరమేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోతురాజు రవి, జేమ్స్, లవ కుమార్, నారాయణ, రామకృష్ణ బాబు, తిక్కన్న, సూర్య కాంతమ్మ,, మహిళ నాయకురాళ్లు ముంతాజ్, రాజ్యలక్ష్మి, బూత్ ఇన్చార్జీలు ధ్రువ, చంద్రశేఖర్, వెంకటేష్, సాగర్, వినయ్, విల్సన్, యశ్వంత్, భార్గవ్, రంజిత్, నాగేంద్ర, రఘు, విక్రమ్, అజయ్, సతీష్, వంశీ, హరి, గిరి, చిన్ని, శివ, వినయ్, తదితర జనసేన నాయకులు పవన్, రామ్ ప్రకాష్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాజధానిపై వైకాపా మూడు ముక్కలాట





- ఓటేసిన వారిని కాటేసే రకం జగన్
- వైకాపాలో నష్టపోయింది ఎక్కవగా ఎస్సీలే
- కొల్లూరు ప్రచార సభలో చంద్రబాబు విమర్శలు

**బాపట్ల, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

రాజధాని విషయంలో వైకాపా ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడుతోందని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. రోడ్లపై గుంతలు పూడ్చలేని సీఎం.. మూడు రాజధానులు కడతారా? అని ప్రశ్నించారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరులో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఓటు వేసిన వారినే కాటేసే రకం.. జగన్ అని విమర్శించారు. వైకాపా ప్రభుత్వంలో ఎక్కువ నష్టపోయింది ఎస్సీలేనన్నారు. దళితుల కోసం పెట్టిన 25 కార్యక్రమాలను రద్దు చేసి, వారిని అన్ని రకాలుగా మోసం చేశారని మండిపడ్డారు. 'ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వెళ్తున్నారు. అమరావతి పూర్తయితే ఇక్కడే అందరికీ ఉపాధి దొరికేది. ఈ ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టును ఎంత పూర్తి చేశారు? డయాఫ్రం వాల్, కాఫర్ డ్యామ్, గైడ్ బండ్ పోయాయి. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వినియోగం పెరిగింది. నాసిరకం మద్యం తాగి అనేకమంది ప్రాణాలు పోతున్నాయి. నిత్యావసరాల ధరలు బాగా పెరిగాయి. వైకాపా అరాచకాలపై ప్రతి ఇంట్లో చర్చ జరగాలి. మీ పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి. ఎన్డీయే అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

# జగన్‌కు ఓటు వేయడమంటే మంచిని కొనసాగించడమే



**గుంటూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

గతంలో ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏకంగా 2,70,000 కోట్ల రూపాయలు నేరుగా ప్రజల అకౌంట్లలో వేశామని తెలిపారు. లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమం అందించామని పేర్కొన్నారు. 130 సార్లు బటన్ నొక్కి.. నేరుగా పేదల ఖాతాల్లో డబ్బు జమ చేశామన్నారు. ప్రజలు రెండుసార్లు బటన్ నొక్కి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఈ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మీ జగన్ మళ్లీ అధికారంలోకి రావాలని అన్నారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 13వ రోజు గుంటూరు జిల్లాలో సాగుతోంది. ఏటుకూరు బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగా సీఎం వైఎస్ జగన్ ప్రసంగించారు. గుంటూరులో మరో ప్రపంచం కనిపిస్తుందన్నారు. ఈ మహజన సముద్రం చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని తెలిపారు. మేనిఫెస్టోను పవిత్ర గ్రంధంగా భావిస్తూ.. 99 శాతం హామీలు అమలు చేశామని చెప్పారు. 58 నెలలుగా చేస్తున్న అభివృద్ధిని కొనసాగించేలా ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు. ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. వచ్చే ఎన్నికలు చంద్రబాబు మోసాలకు, ప్రజలకు జరుగుతున్న కురుక్షేత్ర యుద్ధం అని పేర్కొన్నారు. జరుగుతున్న మంచిని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమేనా అంటూ సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మ.. అందరూ అబద్దాలు బుర్రకథలుగా చెబుతున్నారు. ఇదే కూటమి.. 2014లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు. రంగు రంగుల మేనిఫెస్టో ఇంటింటికి పంచి.. హామీలు తుంగలో తొక్కింది కూటమియేనని దుయ్యబట్టారు. చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయని హెచ్చరించారు. అలాగే చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమం ఆగిపోవాలని మీరు నిర్ణయం తీసుకున్నట్లేని కూడా హెచ్చరించారు. అదే ముగ్గురు మళ్లీ వస్తున్నారు.. ప్రజలారా జాగ్రత్త అంటూ ప్రసంగం కొనసాగించారు. సింగపూర్‌ను మించి అభివృద్ధి చేస్తామని బాబు చెప్పారు.. కానీ జరిగిందా? అన్నారు. ప్రతి గ్రామానికి ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ అన్నారు.. కానీ ఏర్పాటు చేశారా?అన్నారు. ఇంటింటికీ ఉద్యోగం, నిరుద్యోగ భృతి అన్నారు..కానీ చేశారా? అని అడిగారు. ప్రతీ జిల్లాలో హైటెక్ సిటీ కడతానన్నారు.. కానీ కట్టారా? రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా? అని నిలదీశారు. పొదుపు సంఘాల రుణాలురద్దు చేస్తానన్నాడు.. చేశాడా? ఆడబిడ్డ పుడితే రూ. 25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు.. చేశాడా? అర్హులకు మూడు సెంట్ల స్థలం ఇస్తానన్నాడు. ఇచ్చాడా? 10 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ అన్నాడు.. చేశాడా? మళ్లీ అదే ముగ్గురు..కొత్త హామీలతో వస్తున్నారు జాగ్రత్త అని జగన్ అన్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటున్నారు నమ్మొద్దు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. మీరు నా స్టార్ క్యాంపెయినర్లు మీరే. ఇంటింటికి వెళ్లి బాబు మోసాలను వివరించండి. పథకాలన్నీ కొనసాగాలంటే జగనన్న రావాలని చెప్పండి. వాలంటీర్లు మళ్లీ మీ ఇంటికి రావాలంటే జగనన్న రావాలి. జగన్‌కు ఓటు వేయడమంటే మంచిని కొనసాగించడమేనని పిలుపునిచ్చారు.

## ధర్మాచరణలో ప్రతి కష్టం సుఖంగా మారుతుంది





**పెద్దకడబూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**

ధర్మాచరణలో ప్రతి కష్టం సుఖంగా మారుతుందని, ప్రతి బాధ ఆనందప్రదంగా మారుతుందని, ఇహమున అభ్యుదయమును, పరమున మోక్షమును ప్రసాదించేది ధర్మమేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా పెద్దకడబూరులోని శ్రీ మల్లిఖార్జునస్వామి దేవస్థానం నందు జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు ధార్మిక సభా కార్యక్రమంలో ఆయన ధర్మం విశిష్టత గురించి వివరించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై బ్రహ్మచారి జయదేవానంద స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నరవ రమాకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ శశిరేఖ, నరవ రంగారెడ్డి, సుశీలమ్మ, నరవ విరూపాక్షిరెడ్డి, సువర్ణమ్మ, మద్దిలేటి, మురళీ రెడ్డి, శ్రీలత, సురేశ్ రెడ్డి, అక్కిమి రాఘవరెడ్డి , వీరమ్మ, ధర్మ ప్రచార మండలి సభ్యులు న్యాయకంటి భీమిరెడ్డి, వి.హెచ్.పి.రాజారెడ్డి, ఆర్.అరుణ, భీమలింగారెడ్డి, సోమిరెడ్డి, జి.రంగారెడ్డి, బి, జగన్నాథ్ రెడ్డి, శ్రీవారి సేవకులు పద్మారెడ్డి, సరస్వతమ్మ, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ టి. రామచంద్రతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డిని అసెంబ్లీకి పంపుదాం

- జయహెూ బీసీ గర్జన సభలో తీర్మానం




**పెద్దకడబూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :**



మంత్రాలయం పీఠంపై టీడీపీ జెండా ఎగుర వేయడానికి బీసీలందరూ కలిసి కట్టుగా పని చేద్దామని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి, టీడీపీ యువనేత రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దకడబూరు మండలంలోని జాలవాడి గ్రామంలో జయహెూ బీసీ గర్జన సభ టీడీపీ మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంగా ఏర్పాటు అయిన నాటి నుండి మొదటిసారి ఎమ్మెల్యే టికెట్ బీసీలకు కేటాయించడంపై టీడీపీ అధినేత చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 2.06 లక్షల మంది ఓటర్లు ఉండగా, ఇందులో అత్యధికులు బీసీలు ఉన్నారని, దీనిని బట్టి చూస్తే టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి విజయం నల్లేరుపై నడకలాంటిదేనని స్పష్టం చేశారు. మంత్రాలయం ఎమ్మెల్యే టికెట్ బీసీలకు కేటాయించడంతో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి వణుకు మొదలైందని తెలిపారు. బయటకు మాత్రం టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి తనకు సరియైన పోటీ కాదని చెపుతున్నా, మనస్సులో మాత్రం ఓటమి భయం పట్టుకొందని ఎద్దేవా చేశారు. మంత్రాలయం నియోజకవర్గంలోని బీసీలకు టీడీపీ అధినేత చంద్రబాబు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీలకు పిలుపునిచ్చారు. బాలనాగిరెడ్డి అహంకారానికి బీసీలకు మధ్య జరిగే ఎన్నికల యుద్ధంలో ప్రతి బీసీ ఒక సైనికుడై బాలనాగిరెడ్డి ఓటమిని శాసించాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడిగుడ్ల ఏసేపు, ముక్కన్న, యంకన్న, హనుమంతరెడ్డి, ప్రతాప్ రెడ్డి, జగ్గాపురం ఈరన్న, రాఘవేంద్రస్వామి, మల్లికార్జున, మీసేవ ఆంజనేయులు, తలారి అంజీ తదితరులు పాల్గొన్నారు.

# కార్తికేయ మూవీ.. భజే వాయువేగం



ఆర్‌ఎక్స్ 100 ఫేం కార్తికేయ డెబ్యూ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహించనున్న ఈ మూవీ కార్తికేయ ఎనిమిదవ సినిమాగా రానుంది. సంఘటనల సుడిగుండంతో జీవితం తలకిందులుగా మారినప్పుడు ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి వేచి ఉండండి.. అంటూ క్యాప్షన్ ఇచ్చి క్యూరియాసిటీ పెంచుతున్నారు మేకర్స్. ముందుగా ప్రకటించిన ప్రకారం టాలీవుడ్ స్టార్ హీరో సూపర్ స్టార్ మహేశ్ బాబు టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంఛ్ చేశారు. ఈ చిత్రానికి భజే వాయు వేగం టైటిల్‌ను ఖరారు చేశారు. అతడు పార్క్ నుండి తన అదృష్టాన్ని ఛేజ్ చేస్తూ వస్తున్నాడు. మిమ్మల్ని మీ సీట్ల అంచున ఉంచే రేసీ థ్రిల్లర్‌గా సినిమా ఉండబోతుందంటూ ట్వీట్ చేశారు మేకర్స్. కార్తికేయ బ్యాట్ పెట్టుకొని పరుగులు పెడుతున్న స్టిల్ బ్యాక్ డ్రాప్‌లో కారు, డబ్బును చూడొచ్చు. మొత్తానికి ఏదో ఒక ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్‌తో ఈ మూవీ ఉండబోతుందని అర్థమవుతోంది. మరిన్ని వివరాలపై రానున్న రోజుల్లో స్పష్టత ఇవ్వనున్నాడు కార్తికేయ. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ బ్యానర్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కార్తికేయ యూనిక్ రోల్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. సాలిడ్ కంటెంట్‌తో వస్తోన్న ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీలో మలయాళ భామ ఐశ్వర్యమీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. హ్యాపీ డేస్ ఫేం రాహుల్ టైసన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీకి రాధన్ సంగీతం అందిస్తుండగా.. కపిల్ కుమార్ బీజీఎం సమకూరుస్తున్నాడు. ఈ మూవీకి ఆర్‌డీ రాజశేఖర్ సినిమాటోగ్రఫర్ కాగా.. పీ అజయ్ కుమార్ రాజు కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.




# పుష్ప ది రూల్..ఆడియో రైట్స్ 60కోట్లు

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ సుకుమార్ డైరెక్షన్‌లో నటిస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్ చిత్రంలో బన్నీ పుష్పరాజ్‌గా మరోసారి రెట్టింపు వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నాడని ఇప్పటివరకు షేర్ చేసిన పోస్టర్లు, వీడియోలు చెప్పకనే చెబుతున్నాయి. ఇటీవలే రాక్‌స్టార్ డీఎస్పీ అండ్ టీం మ్యూజిక్ సిట్టింగ్స్‌లో బిజీగా ఉన్న స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. పుష్ప ది రూల్ ఆడియో హక్కులను అన్ని భాషల్లో పాపులర్ కంపెనీ టీ సిరీస్ దక్కించుకున్నట్టు తెలిసిందే. తాజాగా ఎంత మొత్తానికి రైట్స్ దక్కించుకున్నారనే అప్‌డేట్ సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. భూషణ్ కుమార్ ఆడియో రైట్స్ కోసం ఏకంగా రూ.60 కోట్లు పెట్టాడని బీటౌన్ సర్కిల్ టాక్. ఇదే నిజమైతే ఇప్పటివరకు అల్లు అర్జున్ కెరీర్‌లో ఏ సినిమా అందుకోని అరుదైన ఫీట్ పుష్ప ది రూల్ ఖాతాలో చేరిపోయినట్టే. ఇక పుష్ప ది రూల్ మ్యూజిక్‌పై మూవీ లవర్స్‌లో ఏ స్థాయిలో క్రేజ్ ఉందో ఈ ఒక్క విషయంతో అర్థం చేసుకోవచ్చు. రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ పుష్ప ఫ్రాంఛైజీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్? అందిస్తున్నాడని తెలిసిందే. మరి ఫస్ట్ పార్టుతో అదిరిపోయే ఆల్బమ్ అందించిన డీఎస్పీ మరి సీక్వెల్‌కు ఎలాంటి సాంగ్స్ రెడీ చేశాడని తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న పుష్ప ది రూల్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# షారూఖ్‌తో కలసి పనిచేయడమంటే ఇష్టం: ప్రియమణి

షారుక్‌ఖాన్‌తో కలిసి పని చేసే అవకాశం రావాలేగానీ ఏదైనా వదిలేయడానికి సిద్ధమంటోంది సీనియర్ నటి ప్రియమణి. గతంలో 'చెన్నై ఎక్స్‌ప్రెస్'లో.. '1 2 3 4 గెట్ ఆన్ ది డాన్స్‌ఫ్లోర్' పాటలో షారుక్‌తో ఆడిపాడిన ప్రియమణి 'జవాన్' చిత్రంలో ఓ ముఖ్య పాత్రలో నటించింది. ఇటీవలే 'మైదాన్'తో అలరించిన ఈమె ఓ వేడుకలో మీడియాతో మాట్లాడుతూ.. షారుక్‌తో మళ్లీ కలిసి నటించాలనుందని మనసులో మాట బయట పెట్టింది. 'ఒకవేళ షారుక్ నన్ను పిలిచి 'రేపే వచ్చేయ్.. నాతో కలిసి పని చేయాలి' అని చెబితే వెంటనే వెళ్లిపోతా. నా చేతిలో ఉన్న ప్రాజెక్టులన్నీ వదిలేస్తా. ఆయనతో కలిసి పని చేయడమే నాకు అన్నింటికన్నా ముఖ్యం' అంటూ ఉత్సాహంగా చెప్పకొచ్చింది. ప్రస్తుతం ఆమె కీలక పాత్రలో తెరకెక్కుతున్న 'ది ఫ్యామిలీమ్యాన్ 3' వెబ్‌సిరీస్ చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానుంది.




# ఆకట్టుకోలేక పోయిన ఫ్యామిలీ స్టార్

**చిన్నా చితక సినిమాలదీ అదేదారి**




ప్రతి శుక్రవారం టాలీవుడ్ లో చిన్న, పెద్ద సినిమాలు ఏవో ఒకటి విడుదలవుతూ ఉంటాయి. గత వారం విజయ్ దేవరకొండ నటించిన 'ఫామిలీ స్టార్' విడుదలైంది, అలాగే మలయాళంలో విజయవంతమైన సినిమా 'మంజుమ్మల్ బాయ్స్' తెలుగులో అనువాదం చేసి విడుదల చేశారు. విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన సినిమాకి పరశురామ్ పెట్ల దర్శకుడు, దిల్ రాజు నిర్మాత. అయితే ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర అంతగా విజయం సాధించలేదు అనే చెప్పాలి. ఈ సినిమాకి ఎందుకో అంతగా ఓపెనింగ్స్ రాలేదు, అలాగే విమర్శకుల నుండి కూడా ఈ సినిమాకి ప్రసంశలు రాలేదు. ఈ సినిమా విడుదలకి ముందు చిత్ర నిర్వాహకులు ఇది ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన కథ అని ప్రచారం చేశారు. కానీ సినిమాలో ఆ మధ్యతరగతి కుటుంబ కష్టాలు ఎక్కడా కనిపించలేదని, అదీ కాకుండా రెండో సగం పూర్తిగా భిన్నంగా ఉందని చెపుతున్నారు. ఏమైనా ఎంతో ఆశలు పెట్టుకున్న ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర చతికిలబడింది. విజయ్ దేవరకొండకి ఇది ఒక ఎ÷-లాపు, అలాగే మృణాల్ ఠాకూర్ కి టాలీవుడ్ లో మొదటి ఫ్లాపు నమోదు చేసుకున్నారు అని అనలిస్టు చెపుతున్నారు. ఇక మలయాళం సినిమా 'మంజుమ్మల్ బాయ్స్' తెలుగులో బాగానే నడిచింది అని చెప్పొచ్చు. ఈ సినిమా పట్ల ప్రేక్షకులు కొంచెం ఆసక్తిగానే చూసారని తెలుస్తోంది. ఎందుకంటే ఈ సినిమా మలయాళంలో ఎక్కువ డబ్బులు వసూలు చేసిన సినిమాగా చరిత్ర సృష్టించింది. మామూలుగానే మలయాళం సినిమాలు అంటే ఈమధ్య తెలుగు ప్రేక్షకులు చూస్తున్నారు, అందుకని ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర బాగానే నడిచింది అని అంటున్నారు. మూడు సినిమాలు 'గీతాంజలి మళ్ళీ వచ్చింది', 'లవ్ గురు', 'శ్రీరంగ నీతులు', విడుదలయ్యాయి, కానీ బాక్స్ ఆఫీస్ దగ్గర ఒక్క సినిమా కూడా ప్రభావం చూపించలేకపోయాయని అంటున్నారు. అంజలి నటించిన 50వ సినిమా 'గీతాంజలి మళ్ళీ వచ్చింది', కోన వెంకట్ రచన, నిర్మాత కూడాను. అయితే ఈ సినిమాకి అసలు ఎక్కడా బజ్ కనిపించలేదు, వినిపించలేదు అని అనలిస్టు అంటున్నారు. విజయ్ ఆంటోనీ నటించిన డబ్బింగ్ సినిమా 'లవ్ గురు' సినిమాకి కూడా ఓపెనింగ్స్ అస్సలు లేకుండా పోయాయని అంటున్నారు. ఈ సినిమాకి కూడా బజ్ లేదని అంటున్నారు. ఇంకో చిన్న సినిమా 'శ్రీరంగ నీతులు' విడుదలైంది, సినిమాకి మంచి పాజిటివ్ టాక్ వుంది, కానీ ప్రేక్షకులు మాత్రం కరువయ్యారు అని తెలుస్తోంది.అలాగే డబ్బింగ్ సినిమా 'డియర్' విడుదలైంది. ఇందులో ఐశ్వర్య రాజేష్, జీవీ ప్రకాష్ కుమార్ జంటగా నటించారు, కానీ ఈ సినిమా విడుదలైనట్టుగానే ఎవరికీ తెలియదు అని అంటున్నారు. ఈ సినిమా కూడా ఇంకో డబ్బింగ్ సినిమా విడుదలైంది, వెళ్ళిపోయింది అనేట్టుగా వుంది అని చెపుతున్నారు. రెండు వారాల క్రితం విడుదలైన 'టిల్లు స్క్వేర్' ఇంకా బాక్స్ ఆఫీస్ దగ్గర కొంచెం నడుస్తున్నట్టుగా తెలుస్తోంది. ఆ సినిమా ఇప్పటికే రూ. వందకోట్లకి పైగా కలెక్టు చేసి, నిర్మాతకి, డిస్టిబ్యూటర్స్ కి మంచి లాభాలు తెచ్చి పెట్టింది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**